# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 23, జనవరి, 2023 16 పేజీలు


## ఆశ్రమ పాఠశాల సమస్యలను పట్టించుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న కేంద్ర సహాయ సహకార మంత్రి బిఎల్.వర్మ

16లో..

## సైబర్ క్రైం నివారణపై.. అవగాహన

**నడిగూడెం, ప్రభాతవార్త :** టెక్నాలజీ విస్తరిస్తున్న కొద్దీ ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటున్నారు. కంప్యూటర్ నెట్‌వర్క్‌తో కూడిన నేరాన్ని సైబర్ క్రైమ్‌గా పేర్కొంటారు. ఇంటర్‌నెట్ ఆధారంగా నేటి సమాజంలో సైబర్ క్రైమ్‌లు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పోలీసులు విద్యార్థులకు, యువతకు, గ్రామీణ, పట్టణప్రాంత ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు.

సైబర్ క్రైమ్స్‌ను అరికట్టేందుకు చర్యలు
డిగ్రీలో సైబర్ సెక్యూరిటీ సబ్జెక్టు ప్రవేశపెట్టేందుకు నిర్ణయం
పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అవగాహన సదస్సులు

గత కొంతకాలంగా సైబర్ క్రైమ్స్‌పై అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నేరాలు జరిగే తీరు, నియంత్రణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతి బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగిస్తున్న కొందరు




2లో..

## సింగరేణి పరిరక్షణ మన అందరి భాధ్యత

కన్నతల్లిలాంటి సింగరేణిని రక్షించుకుందాం
కార్మికుల హక్కులను సాధించాం
టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత




2వ పేజీలో...

భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కన్నతల్లి లాంటి సింగరేణి సంస్థను రక్షించుకోవటం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పరిరక్షణకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పనిచేస్తుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. భూపాలపల్లి ఏరియా పర్యటనకు ఆదివారం వచ్చిన సందర్భంగా బిఆర్‌ఎస్, టీబీజీకేఎస్ అనుబంధ సంఘాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఇటివల మృతి చెందిన బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు బి వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలతో కలసి పరామర్శించి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు.

## ఖబడ్దార్.. ముత్తిరెడ్డి

భాష మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారు
నిధులు తెచ్చే దమ్ము లేక మాపై విమర్శలా!
రాష్ట్ర నిధులు సిరిసిల్ల,గజ్వేల్,సిద్దిపేటకు తరలుతుంటే ఏం చేస్తున్నవ్?
బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి



16లో..

జనగామ ప్రతినిధి, ప్రభాతవార్త, :

'ఎమ్మెల్యే హోదాలో ఉండి ఏం మాట్లాడుతున్నవ్.. నీ ఇంట్లో ఆడపడుచులు లేరా.. నోటి భాష మార్చుకోకుంటే ప్రజలు నిన్ను తరిమితరిమి కొడతారు.. ఖబడ్దార్ ముత్తిరెడ్డి' అంటూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బీజేపీ, కాంగ్రెస్ నాయకులపై బూతులు మాట్లాడడంపై దశమంతరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## ఎంఎల్‌సి కవిత పర్యటనలో నిరసన జ్వాలలు



2వ పేజీలో...

శిలాఫలకంపై పేరు లేదంటూ నిరసన జ్వాలలు
జడ్పీ చైర్మన్ కించపరచారంటూ ఆగ్రహం
పోటాపోటిగా నినాదాల జోరు
బయటపడ్డ ఎమ్మెల్సీ చారి, ఎంఎల్‌ఎ గండ్ర వర్గపోరు

భూపాలపల్లి, ప్రభాతవార్త

భూపాలపల్లి పర్యటనకు వచ్చిన ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అద్యక్షురాలు కల్వకుంట్ల కవితకు నిరసనలు ఎదురయ్యాయి. భూపాలపల్లి పట్టణంలో టీబీజీకేఎస్ బ్రాంచీ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఎంఎల్‌సి, మాజీ తెలంగాణ రాష్ట్ర తోలి సభాపతి సిరికొండ మదుసూదనాచారి పేరు లేకపోవటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ అనుచరులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు.

# సైబర్ క్రైంనివారణపై అవగాహన

(మొదటి పేజీ తరువాయి..)

అనుకోని పరిస్థితుల్లో సైబర్ క్రైమ్స్‌కు గురవుతున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ క్రమంలోనే పోలీస్‌శాఖ సైబర్‌క్రైమ్స్‌ను అరికట్టేందుకుఅందుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. రోజు రోజుకు కంప్యూటర్స్, మొబైల్స్ వినియోగం అధికమవడంతో ఉన్నత విద్యామండలి అధికారులు కూడా సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహనకల్పించే చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే డిగ్రీలో సైబర్ సెక్యూరిటి సబ్జక్ట్‌ను ప్రవేశపెట్టేందుకు ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. రెగ్యులర్ డిగ్రీతోపాటు బి.ఫార్మసీ తదితర డిగ్రీ కోర్సులలో సైబర్ సెక్యూరిటిసబ్జక్ట్‌ను 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకుంది. సైబర్ సెక్యూరిటీపై అవగాహనఉండకపోతే నష్టపోతారని ప్రభత్వం కూడా ఆలోచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి, హైద్రాబాద్‌లో పోలీస్, ఉస్మానియా యూనివర్సిటీ, జెఎన్‌టియు, ఐఐటికి చెందిన పలువురు నిపుణులతో ఒక కమిటిని కూడా ఏర్పాటు చేసింది. నిపుణుల అభిప్రాయాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి మొదటి సెమిస్టర్‌లో సైబర్ సెక్యూరిటీ సబ్జక్ట్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తీర్మానించారు. ఈ సబ్జక్టుకు సంబంధించిన పుస్తకాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుభాష తోపాటు ఆంగ్లభాషలోకూడా ఈ పుస్తకాలను ముద్రించనున్నారు. ముందుగా వెబ్‌సైట్స్‌లో అందుబాటులో ఉంచేందుకు చర్యలు ప్రారంభించారు. భవిష్యత్‌లో ఇంటర్నెట్, కంప్యూటర్ వినియోగం మరింత పెరగనుంది. ఈ క్రమం లో సైబర్ నేరాలు పెరగకుండా నియంత్రించాలంటే పలు రకాల చర్యలు తీసుకోక తప్పదు. ఇప్పటికే పోలీస్‌శాఖ అధికారులు సైబర్ నేరాల నియంత్రణలో నిమగ్నం కాగా మరోవైపు ఉన్నత విద్యామండలి కూడా డిగ్రీ కోర్సుల్లో సైబర్ నేరాలకు సంబంధించి ఒక సబ్జక్టును ప్రవేశపెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించనుంది. ముందు ముందు మరిన్ని శాఖలు కూడా భాగస్వామ్యమై సైబర్ నేరాల నిర్మూలనకు నూతన పద్ధతులను అమలు చేసే అవకాశాలు లేకపోలేదు.

కంప్యూటర్‌యుగంలో జనం మోసపోకుండా, ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలంటే అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముందుగా విద్యార్థులు అవగాహన పెంపొందించుకుంటే గ్రామాల లో ప్రజలను నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చైతన్యపరిచే అవకాశం ఉంటుంది.

# సింగరేణి పరిరక్షణ మన అందరి భాద్యత





(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం టీబీజీకేఎస్ బ్రాంచీ కార్యాలయంలో బ్రాంచీ ఉపాధ్యక్షుడు కొక్కుల తిరుపతి ఇటీవల మరణించగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంకు ఎంఎల్‌సి, తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి సిరికొండ మదుసూదనాచారి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి హాజరయ్యారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థకు 130 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని, అట్టి సంస్థను కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందని అన్నారు. గతంలో పాలించిన చంద్రబాబునాయుడు సింగరేణి పరిశ్రమను ప్రవేటీకరణ చేసేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి సంస్థ పరిరక్షణ, గని కార్మికుల హక్కుల సాధన కోసం ఇప్పటి వరకు అనేక సమన్యలను గుర్తించి యాజమాన్యం దృష్టికి తీసుకుపోవటం పరిష్కరించటం జరిగిందని వెల్లడించారు. దేశంలోనే సింగరేణి సంస్థను అగ్రగామిగా నిలిచేందుకు సిఎం కేసిఆర్, సింగరేణి సంస్థ సీఎండీతో పాటు పని చేస్తున్న ఉద్యోగుల సహకారంతో ముందుంచటం జరిగిందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టి, సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికుల కుటుంబాలకు చెందిన 18 వేల మందికి అనేక అవరోదాలు ఎదురయినా డిపెండెంట్ ఉద్యోగాలను కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులను నింపిన ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. సింగరేణి పరిశ్రమ నేడు దేశంలోనే రోల్‌మాడల్‌గా నిలిచిందని, ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం అందిస్తున్న సహకారం వల్లనే జరిగిందని, సింగరేణి సంస్థలో ఒక్క బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పాదన, సోలార్ విద్యుత్ వంటి అనేక ఇతర రంగాల్లో రాణిస్తుందని ఇందుకు మనందరికి గర్వకారణమని అన్నారు. అన్నారు. కోలిండియాలో లేని విధంగా సింగరేణి కార్మికులకు అనేక హక్కులు, సదూపాయాలను కల్పించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వంకు దక్కుతుందని, కార్మికుల సంక్షేమం విషయంలో టీబీజీకేఎస్ అదిష్టానం సూచనల మేరకు అనేక సదూపాయాలను కల్పించటం జరిగిందని వివరించారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం దేశంలోని బొగ్గు బ్లాకులను బహిరంగ మార్కెట్‌లో విక్రయించుటకు పునాది వేయగా తెలంగాణ సర్కార్ అడ్డుకుంటుందని, సింగరేణిలోని ఏ ఒక్క బ్లాకును ఇతర ప్రవేట్ సంస్థలకు అప్పగించకుండా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తుందని కవిత ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, టీబీజీకేఎస్ కమిటీ మెంబర్‌లు బడితెల సమ్మయ్య, ఏబూసి ఆగయ్య, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, చల్లా జక్కిరెడ్డి, మిరుపాల నర్సింగరావు, వారణాసి గౌరిపతిశర్మ, మొత్కుపల్లి సమ్మిరెడ్డి, సజ్జనపుస్వామి, రత్నం సమ్మిరెడ్డి, నల్లబెల్లి సదానందం, మండ సంపత్, బత్తుల వెంకటేశ్వర్లు, మాలోత్ ప్రేమ్‌సింగ్, కొమ్మిడి రాజిరెడ్డి, జగత్‌రావు, శంకర్‌రెడ్డి, రత్నం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి కవిత పర్యటనలో నిరసన జ్వాలలు

ఇందుకు ప్రతిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి చెందిన వర్గీయులు నినాదాలు చేయటం ఘర్షణ వాతావరణంకు దారితీసింది. శిలాఫలకంపై ఎందుకు ఎంఎల్‌సి పేరు లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన అనుచరులు పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో పర్యటనకు అవరోదం ఏర్పడింది. అంతేకాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీచైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి వర్గీయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టీబీజీకేఎస్ ఆవరణ నిరసనలతో హోరెత్తింది.

### ఎంఎల్‌సి కవితకు ఈపి ఆపరేటర్ల వినతి పత్రం

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి జరపాలని ఈపి ఆపరేటర్లు ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అద్యక్షురాలు కవితకు వినతి పత్రం అందజేశారు. కేటికే ఓసీపీ 3లో సింగరేణి సంస్థ ద్వారానే బొగ్గు ఉత్పత్తి చేయాలని, ప్రవేట్ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు ఈపి ఆపరేటర్ల తరపున కుసుమ సుధాకర్ తెలిపారు.

# ఆశ్రమ పాఠశాల సమస్యలను పట్టించుకోవాలి..!!

**విద్యార్థుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు చొరవ చూపాలి**

**పాఠశాల నిర్వహకులు, ప్రధానోపాధ్యాయులు సమస్యలు చెబితే పరిష్కారించాలి**

**విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి**

**ఐటిడిఏ పీవో ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంపై అగ్రహం**

**కేంద్ర సహాయ సహాకార మంత్రి బిఎల్.వర్మ**

తాడ్వాయి ప్రభాతవార్త:

ఏజెన్సీ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు చొరవ చూపాలని కేంద్ర సహాయ సహాకార మంత్రి బిఎల్.వర్మ అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పాఠశాలను సందర్శించడం కోసం పర్యటించిన మంత్రి మండల కేంద్రమైన తాడ్వాయిలోని తాడ్వాయి ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయాలను మంజూరు చేస్తుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల నిర్వహకులు, ప్రధానోపాధ్యాయులు పలుదపాలుగా ఐటిడిఏ అధికారులకు చెప్పినప్పటికి పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా పాఠశాలలో సమస్యలు నెలకొనగా కేంద్ర మంత్రి పీఓకి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఏటూరునాగారంలో ఐటిడిఏ కార్యాలయాన్ని నెలకొలిపి దానీ ద్వారా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా ఆ లక్ష్యాన్ని నెరవేర్చకుండా ప్రాజెక్టు అధికారులు, విద్యా విభాగం అధికారులు తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, జిల్లా అధ్యక్షులు చింతలపూరి భాస్కర్‌రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాతోదు హుస్సేన్ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రధాన కార్యదర్శి శనగరపు రమేష్, గందుల కృష్ణ, జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కుందురి నరేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చంద మహేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ హనుమంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మదారి శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, బిజెవైఎం మండల అధ్యక్షులు జిడి.ప్రశాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు తాటి దిలిప్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, జనతా పార్టీ నాయకులు గొప్ప స్వామి, పాయం నవీన్, గౌరబోయిన రాజు, పాయం రవి,ఆళ్ల నవీన్ పాల్గొన్నారు.

# జెడ్పిచైర్మన్ పుట్ట మధుకు సర్పంచ్ కృతజ్ఞతలు

మల్హార్‌రావు ప్రభాతవార్త

మండలంలోని దుబ్బపల్లిపేట గ్రామాని ఇ అభివృద్ధికి రూ. 90లక్షల నిధులు మంజూరు చేసిందనందుకు దెబ్బపేట సర్పంచ్ అజ్మీర ప్రమీల రాజు నాయక్ ఆదివారం మంథినిలోని రాజగృహలో పెద్దపల్లి జిల్లా జెడ్పిచైర్మన్ పుట్ట మధును ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బపేట గ్రామాంలో పలు అభివృద్ధి పనులకు అడుగగానే నిధులు మంజూరు చేసినందుకు పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి వాల యాదగిరి రావు, దుబ్బపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ యూత్ అధ్యక్షులు రాజ్కుమార్ సుదాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాకతీయులు నిర్మించిన శిల్ప సంపద ఎంతో అద్బుతం

**కాకతీయులు ఆలయ నిర్మాణాల అభివృద్ధి కృషి చేస్తాం..**

**జాగృతి టిబిజికేఎస్ అధ్యక్షురాలు ఎంఎల్‌సి కల్లకుంట్ల కవిత**

**మరోసారి ఆలయాన్ని సందర్శిస్తా**

**కోటగుళ్ళలో స్వామివారికి ప్రత్యేక పూజాలు**

గణపురం, జనవరి 22, ప్రభాతవార్త

కాకతీయులు నిర్మించిన శిల్ప సంపద ఎంతో అద్భుతమైనదని కాకతీయులు నిర్మించిన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జాగృతి టిజిబికేఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గణపరిశ్వరాలయం కోటగిల్లును ఆమెతో పాటు మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎంఎల్‌సి సిరికొండ మధుసూదనాచారి జెడ్పిచైరపర్సన్‌లు గండ్ర జ్యోతి రెడ్డి జక్కు శ్రీహర్షిని జాగృతి రాష్ట్ర అధ్యక్షులు విజయ్ జిల్లా అధ్యక్షురాలు వాంకుడోత్ జ్యోతి సూర్యదేవర కార్తీక్‌లకు పూర్ణకుంభంతో ఆలయంలోనికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మరోసారి ఆలయ సందర్శన కోసం వస్తానని ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కకాతీయ కట్టడాలు ఎంతో అద్భుతామని వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కని పై ఉందన్నారు. ముఖ్యమంత్రి ధృష్టికి ఆలయ పరిస్థితులను వివరించి అభివృద్ధి చేసేలా చేస్తానని తెలిపారు అనంతరం ఆమె ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ట్రస్ట వ్యవస్థాపకులు గండ్ర గౌతంరెడ్డి, టిఆర్ఎస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గండ్ర గౌతంరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలసాని లక్ష్మీనరసింహారావు పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రరెడ్డి ఎంపిటిసి మోటపోతుల శివశంకర్‌గౌడ్ సర్పంచ్ నారగని దేంవర్‌గౌడ్, ఉప సర్పంచ్ అశోక్ యాదవ్ గణపురం టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గాజర్ల చింటూ పాశి కంటి రామకృష్ణ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ హఫీస్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రాగన్ సాగుపై ఆసక్తి చూపుతున్న యువరైతు

**-ఏపుగా ఎదిగిన చెట్లు**

**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22**

వ్యవసాయంపై ఆసక్తి ఉండటంతో అధిక దిగుబడులు వచ్చే క్రమంలో లాభసాటి వ్యవసాయంపై మక్కువ చూపుతూ ఏజెన్సీ ప్రాంతంలో పిజి వరకు చదివిన యువకుడు ఆంగోతు మోహన్ తన తండ్రి సహకారంతో డ్రాగన్ తోటను సాగుచేస్తున్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం మాదారంకు చెందిన ఆంగోతు భీమా అనే రైతు తన కుమారుడు ఆంగోతు మోహన్ సహకారంతో తనకున్న రెండెకరాలలో డ్రాగన్ తోట సాగుచేసాడు. ఇటీవల కాలంలో మిర్చి , పత్తి ఇంతర పంటలు సాగుచేసినా పెట్టుబడులు రాక తీవ్ర నష్టాలకు గురి అవుతున్న క్రమంలో తన తండ్రికి సహాయపడే క్రమంలో మోహన ఎంఎస్సీ బిఈడి వరకు చదివి దీర్ఘకాలంలో అధిక మొత్తంలో లాభాలు వచ్చే దిశలో డ్రాగన్ సాగుపై ఆసక్తి కనబరిచారు.



సుమారు ఎకరానికి రూ. 5లక్షలకు పైగా పెట్టుబడితో ఈ వ్యవసాయ సీజన్‌లో డ్రాగన్ తోట సాగుచేసాడు, అంతర పంటగా మిర్చి తోట కూడా వేసాడు. ప్రతి ఏడాది డ్రాగన్ ఫ్రూట్స్ కు మార్కెట్‌లో అధిక ధర పలుకుతుండటంతో ఈ వ్యవసాయ సీజన్‌లో నవంబర్, డిసెంబర్ మధ్యకాలంలో మొదటి కాపుగా వచ్చిన సుమారు 200 కేజీలకు పైగా డ్రాగన్ ఫ్రూట్స్‌ను విక్రయించాడు. ప్రతి ఏడాది జూన్ నుండి డిసెంబర్‌మాసంలో దిగుబడి వస్తుందని రైతు ఆంగోతు భీమా తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులు డ్రాగన్ సాగుపట్ల ఆసక్తి కనబరుస్తూ రైతు వద్ద సమాచారాన్ని తీసుకుని సాగుచేసే దిశగా రైతులు ఆలోచన చేస్తున్నారు.



ఈ పైరుకు కోతుల బెడద లేకపోవడంతోపాటు మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్స్ కు అధిక ధర పలకటం, డ్రాగన్ సాగుపై ఆసక్తి పెంచుకుంటున్నారు. ఈ సాగుకు సంబందించి ఉద్యానవన శాఖ ప్రోత్సాహం కల్పిస్తే ఈ ప్రాంతంలో అనేక మంది రైతులు డ్రాగన్ పంటను సాగుచేయనున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం ప్రారంభం

**వైరా, జనవరి22,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం చేపట్టారు. 60 రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వైరా బస్టాండ్‌లో 300 మందికి అల్పాహారం అందించారు. మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం గత ఐదు



నెలలుగా కొనసాగుతుందని తెలిపారు. వైరా క్లబ్ నుండి 60 రోజులు పార్టీ కార్యక్రమం ప్రతిరోజు కొనసాగుతుందని, ధాతల సహకారంతో ప్రతిరోజు వివిధ కూడలి నందు మినీ వ్యాన్ ద్వారా అల్పాహారం అందిస్తామని తెలిపారు. మొదటి రోజు అల్పాహార కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, పెనుగొండ ఉపేందర్‌రావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, నాళ్ళ నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, ఏపూరి రాజారావు, వై.బుచ్చిరామారావు, గుమ్మడిదల వెంకటనారాయణ, పులి కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభం

**వైరా, జనవరి22,ప్రభాతవార్త:**

హైదరాబాద్ కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మెడికల్ టెస్ట్ చేసి వారికి



కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ వెంకటేష్ చేత చికిత్స చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ సిబ్బంది, మార్కెటింగ్ మేనేజర్ నరేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరికంటి శివ, పట్టణ అధ్యక్షులు దార్న శేఖర్, రైతుబంధు సమన్వయ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి నాగి, రేమల్లె సురేష్, బ్రహ్మ సర్వేశ్వరరావు, అర్జున్, దార్ల శేఖర్, ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

**వైరా, జనవరి22,ప్రభాతవార్త:**

వైరాలో స్వర్గీయ బొర్రా వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం శ్రీనికేతన్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ బహుమతుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ స్వర్గీయ బొర్రా వెంకటేశ్వరరావు ఎంతోమందికి అండగా ఉండి ఆశయం కల్పించారని, నేటికి బొర్రా వెంకటేశ్వరరావు పేరును ఎవరూ మరిచిపోలేరని, ప్రతిఒక్క పేదవారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు బొర్రా వెంకటేశ్వరరావు అన్నారు. రైతు సమన్వయ మండల కోఆర్డినేటర్ మిట్టపల్లి నాగి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, ఫణితి సైదులు, పెద్దప్రోలు నవీన్, మరికంటి శివ, అంజద్‌పాషా, కొమరనేని కిరణ్, రేమళ్ళ సురేష్, రేచర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మా మాణిక్యంకు నివాళులు అర్పించిన మదన్‌లాల్



**వైరా, జనవరి22,ప్రభాతవార్త:**

వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో గుమ్మా వెంకటేశ్వరరావు భార్య గుమ్మా మాణిక్యం మరణించిన విషయం తెలుసుకొని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి గుమ్మా మాణిక్యం భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుమ్మా వెంకటేశ్వరరావును మదన్‌లాల్ పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో గుమ్మా రోశయ్య, కందుల ఒంకార్, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి, నల్లమోతు లక్ష్మీనారాయణ, గుమ్మా చిన్న క్రిష్ణ, రాజీవ్, నరేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుకు పలువురి నివాళి



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22**

సింగరేణి మండలం పాత కమలాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డె శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందటంతో ఆదివారం దశదినకర్మకు బిఆర్ఎస్ నేతలు హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల , వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, పాత కమలాపురం సర్పంచ్ గుగులోతు పద్మా మంగా ్యనాయక్, అడ్డగోడ అయిలయ్య, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, చాగంటి కోటయ్య, మండెపూడి వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, నాగేశ్వరరావు, సర్పంచ్ బానోతుకుమార్,భూక్యా రాంకిషోర్ నాయక్, గుగులోతు భారతి పాల్గొన్నారు.


## రాములునాయక్ మరోసారి ఎమ్మెల్యే కావాలని పూజలు

**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22**



వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఎంఎల్ఏ కావాలని కోరుతూ ఆదివారం మండల బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో గల కాళీ మాత ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా గెలిచి చరిత్ర సృష్టించారని, రెండో సారి బిఆర్ ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. బానోతు బాబు,చందావత్ రమేష్, గాంధీ, నవీన్, ఉమా కిరణ్, కళ్యాణ్, ఆనంద్, రాజవర్ధన్ ఉన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జిని కలిసిన మహిళా ఉపాధ్యక్షురాలు



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మాణిక్యరావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ సునీతారావులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, సింగరేణి మండలానికి చెందిన పగడాల మంజుల కలిసారు. తెలంగాణలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారికి విన్నవించినట్లు పగడాల మంజుల తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని ఠాక్రే కోరినట్లు చెప్పారు. అదేవిధంగా ఫిబ్రవరి 6 నుండి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడి చేయనున్న పాదయాత్రకు ప్రజలను సమీకరించాలని నేతలను కోరినట్లు ఆమె చెప్పారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంపూర్ణమైన మద్దతు ఉందని తెలిపారు.

# గ్రామ సేవకుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

-హామీ అచరణేది? -ఎనిమిదేళ్లు గడిచిన -పదోన్నతులు లేక ఇబ్బందులు -వీఆర్వోల రద్దుతో ప్రమోషన్లకు బ్రేకు -రెండేళ్ల కింద అసెంబ్లీలో ప్రకటించిన సీఎం కేసీఆర్ -దిక్కుతోచని స్థితిలో 23వేల వీఆర్ఏలు

పరకాల- ప్రభాతవార్త

గ్రామ సేవకుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది. అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీ ఆచరణకు నోచుకోలేదు. తమ సమస్యల కోసం నిరవధికంగా దీర్ఘకాలం సమ్మె చేసిన హామీల మాటలు అణిచివేతకు గురవుతున్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీకి ఎనిమిదేళ్లు అవుతున్నా అమలు కావడం లేదు. ఏళ్లు గడిచినా జీతాలు పెరగకపోవడంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయి. డిగ్రీ, పీజీ క్వాలిఫికేషన్లతో పాటు సర్వీస్ సీనియార్టీ ఉన్న డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏలు ప్రమోషన్లకు నోచుకోవడం లేదు. గత ఏడాది జనవరిలో రెవిన్యూ శాఖలో 190 మంది డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా ప్రమోషన్లు ఇచ్చి మిగతా కేడర్ వారిని పక్కన పెట్టడం, భూ రికార్డుల ప్రక్షాళన, దరణిపోర్టల్ రూపకల్పన ద్వారా రెవిన్యూశాఖ రిఫామ్స్ తెచ్చిన సర్కార్.. ఆ శాఖ ఉద్యోగులను పట్టించు కోవడం లేదు. సమాజంలో అట్టడుగు స్థాయి నుంచి సుంకరిసేతు సింధు నీరటితో వీఆర్ఏలుగా రూపాంతరం చెందిన ఆ సేవకుల బతుకు వివిధ శాఖల అధికారుల చెప్పు చేతుల్లో నలిగిపోతోంది. తొలుత వీఆర్ఏల పేరుతో 20వేల మందిని వారసత్వంగా ఎంపిక చేసుకున్నారు. చాలీచాలని వేతనంతో రెవిన్యూశాఖలో రకరకాల సేవలందిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సుమారు మూడువేల మందిని వీఆర్ఏలుగా విధుల్లో నియమించారు. ప్రస్తుతం 23వేల మంది వీఆర్ఏలుగా విధులు అందిస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వో పోస్టులను రద్దు చేసి వారికి వివిధ ప్రభుత్వ శాఖల్లో నియమించడం గమనార్హం. అయినా వారి విధుల నిర్వాహణ మారలేదు. ఇప్పటికీ సేవకులుగానే విధులు కొనసాగించడం గమనార్హం. ఒక వైపు పని భారం, వెట్టిచాకిరి ఇచ్చే చాలీచాలని వేతనంతో జీవన్మరణ సమస్యలతో వీఆర్ఏలు జీవనం గడుపుతున్నారు. వయోపరిమితి దాటిన వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, అర్హులైన వారి పదోన్నతులు కల్పిస్తామని, పేస్కేల్ ఉద్యోగులుగా గుర్తిస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారు. 80 రోజుల పాటు సమ్మె చేస్తూ మూడు దఫాలుగా చర్చలు జజరిపారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో వీఆర్ఏ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదు. సమ్మెకాలంలో 50 మంది వీఆర్ఏలు ప్రాణాలు కోల్పోయారు. అయినా వివిధ రకాలుగా నిరసన ప్రదర్శనలు చేశారు. అలాగే అసెంబ్లీ ముట్టడి సమయంలో అనేక అనార్థాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఇచ్చిన హామీలు అమలుకావడం లేదు. ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులందరికీ పీఆర్సీ వర్తిస్తే వీఆర్ఏలకు ఎందుకు వర్తించదు.? 23వేల మంది వీఆర్ఏలలో 6వేలకు పైగా మహిళా వీఆర్ఏలు ఉన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏ సమస్యను సున్నిత సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

### మూడు సార్లు హామీ...

రెవిన్యూ శాఖలో అత్యధిక సంఖ్యలో ఉన్న వీఆర్ఏల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, పేస్కేల్ వర్తింప చేస్తామని, 2017 ఫిబ్రవరి 24న ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ తొలిసారిగా హామీ ఇచ్చారు. పే స్కేల్ హామీ నెరవేర్చకుండా రూ.6500 వేతనాన్ని రూ. 10500కు పెంచారు. తర్వాత రెగ్యులరైజేషన్ మాట మరిచారు. 2020 సెప్టెంబర్‌లో వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ వీఆర్ఏలకు మినిమం పే స్కేల్ వర్తింపజేస్తామని చెప్పి రెండేళ్లు దాటిన హామీ నెరవేలేదు.

### ప్రమోషన్లు లేవ్వు....

గతంలో సీనియార్టీ, క్వాలిఫికేషన్లు ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్లు దక్కేవి. వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడంతో వీఆర్ఏల ప్రమోషన్లకు బ్రేక్ పడింది. వీఆర్ఏలలో డిగ్రీ, పీజీ చేసినోళ్లు 5వేల మంది వరకు ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012, 2014లో రాత పరీక్ష



ద్వారా ఉద్యోగులు పొందినోళ్లు 3700 మంది ఉన్నారు. వీఆర్వోల రద్దుతో వీరి ప్రమోషన్లకు బ్రేక్ పడింది. సీనియారిటీ, క్వాలిఫికేషన్లు ఉన్నా, వీళ్లకు ఏ పోస్టు ఇవ్వాలనే దానిపై అదికారులు అయోమయంలో ఉన్నారు. వీఆర్వోలు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లోకి వస్తారు కాబట్టి, వీఆర్ఏలకు జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది.

### ఇచ్చిన హామీలను నెరవేర్చాలి....

కంది శిరీషారెడ్డి
రాష్ట్ర వీఆర్ఏల అధ్యక్షురాలు

గ్రామాల్లో వీఆర్ఏలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నాం. ఇంత చేస్తున్నా తమకు ఇప్పటి వరకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత లేదు. విధి నిర్వాహణలో అనుకోనం సంఘటనలు జరిగి ఏదైనా ప్రమాదాలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రతి ఉద్యోగికి హెల్త్ కార్డులుంటే ఎలాంటి ఇబ్బందులు రావు. అర్హత ప్రకారం పేస్కేల్, పదోన్నతులు కల్పించి తమకు న్యాయం చేయాలి. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. పనిచేయలేని స్థితిలో ఉన్న వారి వారసులను వీఆర్ఏలుగా తీసుకోవడం, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వడం. ఈ మూడు అంశాలే మా ప్రధాన ఎజెండా. ఈ అంశాలను మేం ప్రభుత్వం ముందుపెట్టాం. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నారు.

# పరకాల వార్త



## అభివృద్ధికి చిరునామాగా పరకాల

-నియోజకవర్గ అభివృద్ధి - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోనే సాధ్యం -14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్



పరకాల, జనవరి 22, ప్రభాతవార్త

అభివృద్ధికి కేంద్రబిందువుగా పరకాలను తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమని మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మార్త ఉమాదేవి రగుపతిగౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి అవసరాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులను మంజూరు చేయించి ప్రత్యేక పర్యవేక్షణలో వాటిని పూర్తి చేయించి ప్రారంభింపజేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినపేరు చల్లా ధర్మారెడ్డికే దక్కిందని తెలిపారు. అభివృద్ధికి చిరునామాగా పరకాల ప్రాంతాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేకు ప్రతి ఒక్కరు తోడ్పాటును అందిస్తూ అండదండగా నిలవాలని కోరారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో పరకాలను తెలంగాణ రాష్ట్రంలో అగ్రభాగంగా నిలిపేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అభివృద్ధిని సంక్షేమ పథకాలను విశ్వసించి పరకాల నియోజకవర్గ ప్రజలు చల్లా ధర్మారెడ్డికి రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం అందించడం జరిగిందని ఇది ఒక్కడితో ఆగదని ఆయన హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ పాగా వేయడాన్ని ఎవరు ఆపలేరని ప్రగాఢ విశ్వాసాన్ని తెలిపారు. పరకాల నియోజకవర్గంలోని ప్రతిపక్ష నాయకులు బీఆర్ఎస్ పార్టీపై ఉన్న ప్రజా ఆశీర్వాదాన్ని జీర్ణించుకోలేక ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తు మోసపూరిత విధానాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, పరకాల పట్టణంలో ఎమ్మెల్యే సారథ్యంలో పలు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, శ్రీనివాస కాలనీలో శాశ్వత ముంపు నివారణకు రూ.12 కోట్ల నిధులతో కాల్వ నిర్మాణం, రూ4.5 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణం, రూ.35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి కోటి రూపాయలతో పట్టణ వైకుంఠ దామం, నూతన మున్సిపల్ కార్యాలయమే కాకుండా పరకాల మండలంలోని పలు గ్రామాలను కలిపే తారు రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలు మభ్యపెట్టి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న నాయకులకు ప్రజలు ముచ్చటగా మూడోసారి బుద్ధివెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతిని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న నీవు పరకాల నియోజకవర్గానికి ఏం చేశావో చెప్పాలని, గతాన్ని వదిలేసి భవిష్యత్తులో అది చేస్తా ఇది చేస్తా అంటూ ప్రగల్భాలు పలుకుతున్నావుని, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో చల్లా ధర్మారెడ్డిని విమర్శించడం తగదని ఈ సందర్భంగా మార్క ఉమాదేవి రగుపతిగౌడ్ హెచ్చరించారు.

## పెంచిన విద్యుత్ బిల్లులను వెంటనే రద్దు చేయాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి



పరకాల, జనవరి 22, ప్రభాతవార్త

అడీషనల్ కంజమ్షన్ డిపాజిట్ పేరిట పెంచిన విద్యుత్ బిల్లులను వెంటనే రద్దు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు మార్త బిక్షపతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం చారాన ఖర్చు చేసి బారాన దండుకుంటుందని దుయ్యబట్టారు. గృహ విద్యుత్ వినియోగదారుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ఏసీడీ బిల్లులను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. విద్యుత్ వినియోగంతో సంబంధం లేకండా వినియోగదారుడైతే చాలన్నట్లు విద్యుత్ పంపిణి సంస్థ వ్యవహరించడం దారుణమన్నారు. విద్యుత్ పాటు ఏసీడీ మొత్తాన్ని కూడా చెల్లించాలని ప్రజానీకాన్ని సంబంధిత శాఖ సిబ్బంది ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. వేలల్లో వచ్చిన బిల్లులను చెల్లించలేని పరిస్థితుల్లో ప్రజానీకం ఉందన్నారు. 9 ఏళ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ బిల్లులను పెంచి షాక్ ఇచ్చిన కేంఆర్ ప్రభుత్వం ఇది చాలదన్నట్లు కస్టమర్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలతో వినియోగదారులను అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. తక్షణమే ఏసీడీ ట్యాబిల్లులను రద్దు చేయాలని, లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో ఆందోలన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అందరి సహకారంతోనే అభివృద్ధి పనులు

- మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి



పరకాల, జనవరి 22, ప్రభాతవార్త

పట్టణంలో అందరి సహకారంతోనే దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నా మని మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని పరకాల చెరువు సమీపంలో ముదిరాజ్ సంఘం కుల దేవత పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణం పురస్కరించుకొని స్థానిక సాయిబాబాగుడి, ఎల్ఐసి కార్యాలయం నుండి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులను పరిశీలన చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషాంజన్‌స్వామి, ఏఈలు పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించడంలో సహా పట్టణ సుందరీకరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. సెంట్రల్ లైటింగ్, రోడ్ల వెడల్పు చౌరస్తాల సుందరీకరణ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కౌన్సిలర్ల సహకారంతో పూర్తి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సాయిబాబా మందిరం నుండి పెద్దమ్మ తల్లి గుడి వరకు రోడ్డు వెడల్పు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ గొర్రె స్రవంతి రాజు, బీఆర్ఎస్ నాయకుడు బండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమేశ్వరస్వామిని దర్శించుకున్న ఎన్జీవోస్ కాలనీ వాసులు



పరకాల, జనవరి 22, ప్రభాతవార్త

పరకాలలో ప్రసిద్ధశైవ క్షేత్రముగా విరజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానమును హనుమకొండ ఎన్జీవోస్ కాలనికి చెందిన 30 కుటుంబాలు ఆదివారం స్వామివారి దర్శనానికి ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు వారిని సాదరంగా ఆహ్వానించి ఆలయ అర్చకులు కోమాళ్లపెల్లి నాగభూషణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి దర్శనము తీర్థప్రసాద వితరణ అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ పరకాల పట్టణ, పరిసర గ్రామాల జర్మించి స్వామివారి కృతపతో ఆయురారోగ్యాలతో హన్మకొండల స్థిరపడ్డామన్నారు. చాలా రోజుల తర్వాత స్వామివారి దర్శనంకు వచ్చామని ప్రస్తుతం ఆలయం సర్వాంగ సుందరంగా భక్తులకి ఆహ్లాదాన్ని కలిగించే విధంగా ఉందని ఈ మార్పుకు కారణమైన ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిగాల దేవేందర్రావు, మురళీధర్‌రెడ్డి, రమేష్, మధూకర్‌రావు, నారాయణ, ఆవుల రాంరెడ్డి, రాఘవులు, రాచర్ల కిరణ్, బాల్నే రమేష్, లింగంపల్లి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎఈఈ పరీక్షలు

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్



*ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదివారం నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటీఆవ్ ఇంజనీర్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్దానిక ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్, రెజోనెన్స్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను



కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో పరీక్ష నిర్వహణకు 19కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పరీక్షలకు 6,664మంది అభ్యర్ధులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెక్షన్స్‌లో జరిగినట్లు, ఉదయం సెక్షన్స్‌కి 5,194 మంది (77.94)శాతం హాజరుకాగా, మధ్యాహ్నం సెక్షన్‌కి 5,166మంది (77.52)శాతం మంది హాజరైయ్యారని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, చీఫ్ సూపరింటెండెంట్లు రమేష్, ప్రసన్నరావు, లైజనింగ్ అధికారులు శ్రీనివాసరావు, రవిబాబు, సహాయ లైజనింగ్ అధికారులు కరుణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# డా.సుదర్శన్‌కు దక్కిన అరుదైన గౌరవం

## -మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానం

*భద్రాచలం, ప్రభాతవార్త ::*



భద్రాచలం పట్టణంలో ప్రముఖ వైద్యుడు, సంఘ సేవకులు డాక్టర్ జీ.వీ.వీ.సుదర్శన్‌రావుకు భద్రాచలం మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పద్మశాలి సత్రం నందు ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గత డిశంబర్ 15వ తారీఖున రాష్ట్ర రాజభవన్ నందు గవర్నర్ చేతుల మీదుగా ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు చేసిన విశేష కృషిని గుర్తిస్తూ స్వర్ణపతకం అందుకున్నారు. ఈ సందర్భంగా డా.సుదర్శన్ కమ్యూనిటీకి సంబంధించిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు అనుముల గంగాధర్ మాట్లాడుతూ .. పద్మశాలి కులంలో పుట్టిన ఆణిముత్యం డా.సుదర్శన్ అని, ఆపదలో వచ్చిన ప్రతి పేద వాడికి నేనున్నానంటూ ఉచిత వైద్యం అందించడమే కాక అనేక సామాజిక సేవలను నిర్వహిస్తూ అత్తున్నత స్థాయికి చేరుకున్నారు. ఇటువంటి ఉన్నత విలువలు కలిగిన సుదర్శన్ దంపతులను సన్మానించుకోవడం మార్కండేయ పద్మశాలి సంఘం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని వివిధ సంఘాల నాయకులు, సామాజిక వేత్తలు పాల్గొని సుదర్శన్ యొక్క విశిష్టతను గూరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు ఏలూరి సూరిబాబు, గోసంగి శ్రీనివాస్, జొన్నదుల రాజేశ్వరరావు, చందనాల రవీందర్,మాజేటి అశోక్, దుర్గా స్వీట్స్ సుధాకర్‌తో పాటు పాటు ప్రముఖ సామాజిక వేత్త, ఐటీసీ పీఎస్‌పీడీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, ధనికొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం

## -ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు
## -యువతకు క్రీడల్లో ప్రోత్సాహం
## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి22:*
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం రాత్రి మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ స్కూల్ ఆవరణలో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పినపాక నియోజకవర్గంలో ట్రస్టు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలం నుంచి యువత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువత క్రీడల్లో రాణించేందుకు తాను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటానన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి అన్ని రకాలుగా ప్రోత్సాహం అందజేస్తామన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తొలుత విద్యార్థులు, యువత, మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రేగా విష్ణు ట్రస్టు నిర్వహకులు, ప్రభుత్వ విప్ రేగా సతీమణి సుధారాణి, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ళు ఉదారత

## -తమ బ్యాచ్ కానిస్టేబుల్ కుటుబానికి రూ.2,05,000ల ఆర్ధిక సహాయం
## -అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి

*పాల్వంచ ప్రభాతవార్త:*
2000 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్ళు తమ మానవత్వాన్ని చాటుకుని ఔరా అనిపించారు. వివరాలలోకి వెళితే .. పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ గత సంవత్సరం అనారోగ్య కారణాలతో మరణించిన కానిస్టేబుల్ రవి కుటుంబానికి తన బ్యాచ్‌కు చెందిన మిత్రులంతా కలిసి రూ.2,05,000లను జమచేసి ఆదివారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ళను ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ కుటుంబంలో పనిచేస్తూ మరణించిన తమ బ్యాచ్ వారికి ఈ విధంగా ఆర్థికసాయం అందజేయడం ఆదర్శనీయమని అన్నారు. పోలీస్ శాఖ తరపున ఆ కుటుంబానికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను కూడా వీలయినంత త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. నిత్యం విధులలో నిమఘ్నమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2000 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్ళు అజయ్, చందూలాల్, ముత్తయ్య, గరిడేపల్లి రవి, మంగీలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.



# డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వని ప్రభుత్వానికి ఓటు అడిగేహక్కు లేదు

నర్సంపేట, జనవరి 22,
ప్రభాతవార్త

ఎన్నికల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ఆశ చూపి ఒక్క నిరుపేదకు కూడా ఆ పథకం అందించని టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ, 17వ డివిజన్లో కాంగ్రెస్(ఐ) పార్టీ డివిజన్ కమిటీ ఎన్నికలు పట్టణ అధక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పేదలకు డబుల బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని మోసపూరిత మాటలు చెబుతూ పేద ప్రజల ఓట్లు దండుకున్నారు. తప్ప నర్సంపేట నియోజకవర్గంలో ఇల్లులేని నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వలేని టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డివిజన్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులకు అనుబంధ సంఘాల అధ్యక్షులకు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ వార్డు మెంబర్ ములుకల సాంబయ్య, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేరుగు సాంబయ్య, ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, ఓబీసీ పట్టణ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, 10వ డివిజన్ అధ్యక్షుడు మోటం రవికుమార్, వేముల సారంగం, బాణాల శ్రీనివాస్, గొర్రె నవీన్, దండెం రతన్‌కుమార్, నాంపల్లి వెంకన్న, కొల్లూరి మధుకర్, శాతరాశి సురేష్, ఎండి. హేస్సేన్, అపరాదపు రవి, దేశి సాయి, పటేల్, గజ్జల సురేష్, గొర్రె సంతోష్, పేరుమళ్ల, చంద్రపాలన్ తదదితరులు పాల్గొన్నారు.

**22వ డివిజన్ కాంగ్రెస్(ఐ) పార్టీ కమిటీ....**

22వ డివిజన్ అధ్యక్షులుగా కోయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గురుజాల మురళీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తొగరు దేవేందర్, సహాయ కార్యదర్శి పోల్‌సత్యం, సహాయ కార్యదర్శి మధ్యల యాదగిరి, కోశాధికారి బొప్పరాతి సురేందర్, కార్యవర్గ సభ్యులుగా సంగెపు రవి, ఆర్మూర్ శివ, ఎండి సాజిద్‌లు ఎన్నికయ్యారు.

**డివిజన్ యూత్ కమిటీ....**

డివిజన్ యూత్ కమిటీ అధ్యక్షులుగా జిజిల కార్తిక్, ఉపాధ్యక్షులుగా దేశిసాయిపటేల్, ప్రధాన కార్యదర్శిగా తాడబోయిన స్వామి, సహాయకార్యదర్శిగా రాస మల్ల నాగేంద్రబాబు, కోశాధి కారిగా గొట్టెముక్కల రాజేందర్, కార్యవర్గ సబ్యులుగా దేశి సందీప్, దేవులపల్లి చిన్న, ఎండి అజీమ్‌పాషా, వేముల మనిదీప్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

**డివిజన్ మహిళా కమిటీ...**

డివిజన్ మహిళా కమిటీ అధ్యక్షులుగా కక్కెర్ల రజిత, ఉపాధ్యక్షులుగా వేముల సంధ్య, మోడెం మౌనిక, ప్రధాన కార్యదర్శిగా తోకల భారతి, సహాయ కార్యదర్శిగా కోయ కల్పన, కోశాధికారిగా వెంగళ లత, కార్యవర్గ సభ్యులుగా మద్దెల రమాదేవి, వేముల లత, గౌరవ సలహాదారులులుగా వేముల గౌరవమ్మ, జిజుల యాదరగిరి, తోకల శ్రీనివాస్, తదితరులను ఎన్నుకున్నారు.

**17వ డివిజన్ కమిటీ....**

డివిజన్ కమిటీ అధ్యక్షులుగా రాయరాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుర్రంపాషా, తోట సారంగం, ప్రధాన కార్యదర్శిగా గుర్రం వెంకన్న, సహాయ కార్యదర్శిగా గజ్జల రాజు, కోశాదికారిగా వంగపండ్ల రాజ్‌కుమార్, సభ్యులుగా పాలకుర్తి సుమన్, రాయపురపు రాజు, రాయపురపు శంకర్, పులిచేరు సాంబయ్య, ముఖ్యసలహాదారులుగా ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, వేముల విద్యాసాగర్, రచ్చ శ్రీనివాస్ ఎన్నుకున్నారు.

# ప్రజా పోరాటాలే లక్ష్యంగా పార్టీ నిర్మాణం చేపట్టాలి

**ఎంసిపిఐ(యు) ర్రాష్ట కార్యదర్శి గాదగోని రవి**

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

సమాజంలో పెరిగిపోతున్న ప్రజా సమస్యలకు పోరాటాలే మర్గాం చూపిస్తాయని అందుకు ఎర్రజెండానే ప్రత్యామ్నాయం అని ఆ దిశలో పార్టీ నిర్మాణాన్ని చేపట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) నర్సంపేట డివిజన్ విస్తృత సమావేశం కామ్రేడ్ గుడిమే సురేందర్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రవి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలన్నీ అడియాశలు అయ్యాయని ధరల భారం ప్రజల నెత్తిన పెనుభారంగా మారిందని మళ్లీ విద్యుత్ భారాలను మోపేందుకు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ సిఫార్సులు చేయడం ప్రభుత్వం అమలుకు పోనుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విస్మరించి కొత్త కొత్త హామీలతో మళ్లీ ఎన్నికల్లో లబ్ధిపిందేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి మోడి కేసిఆర్‌లకు తగిన బుద్ధి చెప్పాలని అందుకు కార్యకర్తలు నిర్మాణాత్మకంగా ప్రజా ఉద్యమం నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఈ నెల 25న జరిగే బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ ఐదవ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు




రమేష్, సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్, జిల్లా నాయకులు సంగతి మల్లికార్జున్, కలకట్ల యాదగిరి, దామ సాంబయ్య, దామ రమేష్, ఎల్లబోయిన రాజు, డివిజన్ నాయకులు మోటం సురేష్, కుక్కల యాకయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో కాలనికి మహర్దశ


చెన్నారావుపేట, జనవరి 22,
ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కాలనికి మహర్ధశ లభించిందని గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్యలు అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి గాను ఎమ్మెల్యే పెద్దికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో రూపాయలు 70లక్షలు మంజూరి అయ్యాయి. ఈ మేరకు ఎస్సీసెల్ గ్రామ పార్టీ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య ఆధ్వర్యంలో కాలనీలో ఆదివారం మంత్రితో పాటు ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎలాంటి వివక్షత లేకుండా అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. రానున్న రోజుల్లో కాలనీలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఇందుకు కాలనీ వాసులంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, సాదు నర్సింగరావు, కుసుమ నరేందర్, కందిక సునిల్, యాకుబ్, మందుల సాగర్, జంగిలి కిరణ్, సారంగం, రమేష్, విజయ్, అనిల్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో మొక్కజొన్న పంట ద్వంసం

చెన్నారావుపేట, జనవరి 22,
ప్రభాతవార్త



పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని తన మొక్కజొన్న పంటను ద్వంసం చేసినారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన చాపల మధు అనే వ్యక్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భాదితుడు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన శ్రీను, రాహుల్, సుధాకర్ అనే వ్యక్తులకు తనకు చెందిన గెట్టువివారం జరగగా పెద్దమనుషుల్లో పంచాయతీ చేసుకున్నామని, కానీ నా మొక్కజొన్న పంటపై శనివారం రాత్రి సమయాన గడ్డి మందు పిచికారీ చేయడంతో పంట ద్వందసమైందని తెలిపారు. గతంలో అనేక ఇబ్బందులకు గురి చేసినా దగ్గరి వాళ్లనుకొని ఏమనలేదని, కానీ పండిస్తున్న పంటను కూడా ద్వంసం చేశారని సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారని బాదితులు తెలిపారు.

# నర్సంపేట వార్త



## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

నల్లబెల్లి, జనవరి 22,
ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆదర్శ గ్రామీణ వైద్యులను గుర్తించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరి చక్రపాణి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని ఆదివారం గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాట్లాడుతూ అనుభవం కలిగిన ఆదర్శ గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి గతంలో మాదిరిగానే శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి గ్రామీణ వైద్యులను గుర్తించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ప్రజా సేవలో ఆరోగ్య సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని దీంతో పాటు 108 వైద్య సేవలో సైతం అర్హత కలిగిన అనుభవజ్ఞులైన గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ కొలువులతో కూడిన అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం కార్యదర్శి జంగిలి రాజు, వెంకటేశ్వర్‌రావు, దామోదర్‌రెడ్డి, రాజేందర్, నర్సింగమ్, దేవేందర్, చాంద్‌పాషా, శ్రీనివాస్, రాజు, నాగభూషన్, నన్నెసాహెబ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాలకు రేవూరి పరామర్శ

నర్సంపేట, జనవరి 22,
ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొంపెల్లి శివకోటి, ఓదెల కళ్యాణ్‌ల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదివారం పరామర్శించి సానుబూతి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్వీపర్‌గా పనిచేస్తున్న రావుల రమ మృతిచెందగా మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన వెంట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరావు, సంతోష్‌నాయక్, పట్టణ అద్యక్షులు బాల్నె జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి, తక్కళ్లపెల్లి ఉమాదేవి, యువమోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకుడు పృద్విరాజ్, బిజెపి నాయకులు పాల్గొని నివాళ్లర్పించారు.

## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న ఉప్పరపల్లి గ్రామస్తులు

చెన్నారావుపేట, జనవరి 22,
ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడు అండగా నిలుస్తున్న మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచారు. గ్రామానికి చెందిన కొత్తపెల్లి సాంబయ్య అనారోగ్యంతో మృతిచెందారు. కడు పేదరికంలో ఉన్న సాంబయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి యొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న గ్రామ దాతలు వివిధ వ్యాపారాల్లో, దేశాల్లో స్థిరపడ్డ వారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తమ వంతు సహాయంగా వాట్సప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ. 1లక్షల ఫిక్స్‌డు డిపాజిట్‌ను దాతలు ఆదివారం వారి కుటుంబానికి అందించారు. గతంలో సైతం పలు కార్యక్రమాలు చేపడుతున్న దాతలను పలువురు అభినందించారు. కాగా తమకు సహకరించేందుకు ముందుకు వచ్చిన దాతలకు బాదిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, ఊడ్గుల శ్రీనివాస్, పెరుమాండ్ల సాంబరెడ్డి, రాజు, కొత్తపెల్లి విజయ్, కర్ణాకర్, స్వామి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ తోనే ములుగు జిల్లా అభివృద్ధి

**●కేసీఆర్ కృషితోనే రామప్పకు యునెస్కో గుర్తింపు ●మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి ●గోదావరి కరకట్టలకు రూ. 130 కోట్లు విడదల ●రూ.1800 కోట్లతో సమ్మక్క (కంతనపల్లి) బ్యారేజ్ ●గిరిజన యూనివర్సిటీకి 334 ఎకరాలు కేటాయింపు ●ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్లకుంట్ల కవిత**



**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్ రావు తోనే ములుగు ప్రాంత అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి చెంది, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్, స్థానిక జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, గండ్ర జ్యోతి రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్‌లు వీరమల్ల ప్రకాశ్, నాగుర్ల వెంకన్న, ఏరువా సతీష్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ లతో కలిసి ఆమె రామప ్ప దేవాలయాన్ని సందర్శించారు. రామప్ప దర్శనానికి వెళూ ్త మార్గమధ్యంలో ప్రేమ్‌నగర్ సమీపంలో గట్టమ్మ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, జిల్లా స్థాయి, మండల స్ ్థాయి బిఆర్ఎస్ నాయకులు ఆమెకు స్వాగతం కలికారు. అనంతరం రామప్ప దేవాలయానికి దర్శనానికి వెళ్లగా జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, జాగృతి నాయకులు, స్థానిక జడ్పీటీసీలు, ఎంపీపీలు ఆమెకు పూలబొకే అందించి స్వాగతం కలికారు. ఆలయ పూజారులు కవితకు డోలు వాయిద్యాలతో రామప్ప దేవాలయానికి పూర ్ణకుంభ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలోని రుద్రేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ దేవాలయంలోని శిల్ప కళా సంపద గురించి, ఆలయం ప్రాశస్త్యం గురించి వివరించారు. అనంతరం రామప్ప లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ గత పాలకుల పాలనలో ములుగు ప్రాంతంలో అభివృద్ధి శూన్యమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ములుగు ప్రజల కోరిక మేరకు సిఎం కేసిఆర్ జిల్లాగా ప్రకటించారని అన్నారు. రామప్ప దేవాలయంకు యునెసోక గుర్తింపు రావడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ ఎనలేని కృషి చేశారని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల అభివృద్ధి కోసం జిల్లా ఏర్పాటు చేయడమే గాక, గిరిజన యూనివర్సిటీ కోసం 334 ఎకరాల భూ కేటాయింపు తో పాటు సమీకృత కలెక్టరేట్ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. గోదావరి పరివాహక కోత ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణానికి 130 కోట్ల రూపాయల నిధులను కేటాంచారని తెలిపారు. ములుగు జిల్లా ప్రజల ఆరోగ్యం కోసం హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టు ఇక్కడి నుండే ప్రారంభించారని తెలిపారు. ఈ కార్య క్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేశ్, బిఆర్ఎస్ నాయకులు మల్క రమేష్, తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్, అధికార ప్రతినిధి అంతటి రాము, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు వాంకుడోతు జ్యోతి, బిసి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, బిఆర్ఎస్ నాయకులు బాషబోయిన పోశాలు, ఆకిరెడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. రాము, పోశాల వీరమల్లు, ముడిగె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందో బస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన నేతలు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం

**వెంకటాపూర్, జనవరి 22, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆదివారం కలిశారు. రామప్ప దేవాలయం సందర్శన కోసం ఆమె మంత్రి సందర్శన కోసం వస్తుండగా గట్టమ్మ దేవాలయం వద్ద గట్టమ్మ తల్లిని దర్శనం చేసుకున్న కవితను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయన ములుగు ప్రాంతం లోని సమస్యలపై ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి పనులపై ములుగు ప్రజలు ఎంతగానో రుణపడి ఉంటారని అన్నారు.



# భాషా పండితులకు పదోన్నతులివ్వాలి

**- పండిత జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**

**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త** భాషా పండితులకు పదోన్న తులు ఇవ్వాలని కోరుతూ పండిత జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జడదీష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భ ంగా పండిత జాక్ నాయకులు కొండ్లె కృష్ణమూర్తి మాట్లాడుతూ భాషా పండితులకు కోర్టులో ఉన్న స్టేను తొలిగించి ప్రస్తుత ప్రమోషన్ల తోనే అవకాశం కల్పించేలా కృషి చేయాలన్నారు. మూడు దశాబ్ధాలుగా భాషోపాధ్యాయులకు పదోన్నతులు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి హామి ఇచ్చి 5 సంవత్సరాలు గడిచినప్పటికీ పదోన్నతుల గురించి ఊసెత్తకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలోనే భాషోపాధ్యాయులకు కూడా పదోన్న తులు కల్పించేటట్లుగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెట్టి శుభాష్, హామీద్, నర్సింహాచారి, బానోత్ విజయ్, పాడ్య రవి, కందిక రాజు, వనిత, శ్రీలక్ష్మి, జన్ను శ్యాంసన్, బాలాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్సీ కవితను స్వాగతించిన లింగాల



**వెంకటాపూర్, జనవరి 22, ప్రభాతవార్త :** యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శన కోసం వచ్చిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి ఆదివారం కలిసి స్వాగతించారు. రామప్ప దేవాయలం విశిష్టతను, ఈ ప్రాంత అభివృద్ధి పై ఆమెకు వివరించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు బాషబోయిన పోశాలు, పోశాల వీరమల్లు, ముడిగె రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయ వేదిక ముస్లిం జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్



**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త** సామాజిక న్యాయ వేదిక ముస్లిం జిల్లా అధ్యక్షుడు ఎండి ఉస్మాన్, గౌరవ అధ్యక్షులుగా మునీర్‌ఖాన్ లను నియమించినట్లు సామాజిక న్యాయవేదిక ములుగు నియోజకవర్గం అధ్యక్షుడు పోరిక శ్యామల్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన సామాజిక న్యాయవేదిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చెన్నారావుపేట ఏఎస్ఐగా లక్ష్మణమూర్తి



**చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త** చెన్నారావుపేట నూతన ఏఎస్ఐగా లక్ష్మణమూర్తి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ ఏఎస్ఐగా పనిచేసిన జైపాల్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. దీంతో కొంతకాలంగా పోలీస్టేషన్‌కు ఏఎస్ఐగా కొరత ఏర్పడింది. కాగా హన్మకొండ జిల్లా ఐనవోలు పోలీస్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేసిన లక్ష్మణమూర్తి చెన్నారావుపేటకు బదిలీ అయ్యారు. దీంతో ఏఎస్ఐ ఆదివారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు.

# బస్తీ దవఖానను ప్రారంభించిన చీఫ్‌విప్

### 56వ డివిజన్ పూరి గుట్టలో బస్తీలో దవాఖాన

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
హనుమకొండ జిల్లా వర్దన్నపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని 56వ డివిజన్ పూరి గుట్టలో బస్తీ దవాఖాన(హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్) వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వం చీఫ్‌విఛ దాస్యం వినయ్‌భాస్కర్ స్థానిక శాసన సభ్యులు అరూరి రమేష కలిసి ప్రారంభించారు. సాయి సేవా ట్రస్ట్ వారు ఉచితంగా భవనాన్ని ఇవ్వగా, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందించగా దాదాపు 13లక్షల వ్యయంతో కార్పొరేషన్ వారు అవసరమైన ఆధునీకరణ, సామాగ్రి పరికరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సిరంగి సునిల్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లా డుతూ రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రాథమిక హక్కులైన విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టి వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తున్నారని, అంతే కాకుండా నగరంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణము అతి గొప్పగా జరుగుతుందన్నారు. మేయర్ గుండు సుదారాణి మాట్లాడుతూ వరంగల్ కార్పొరేటర్ పరిధిలో 6 బస్తీ దావఖాణాలు మంజూరు కాగా మొదటగా ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి బస్తీలలో ఉండే ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో బస్తీ దవఖానాలు ప్రారంభించడం జరిగిందని, ఈ ప్రాంతంలో కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తామని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ 56వ డివిజన్ పరిధిలో ఉన్న పేద ప్రజలకు సంక్షేమ పతకాలతో పాటు బస్తీల్లో ప్రజలకు ఆరోగ్యం బాగుండాలని మీ



ముంగిట్లోనే బస్తీ దావఖాన ఏర్పాటు చేశారని పేదింటి బిడ్డ గర్భం దాల్చితే మంచి పోషకాహారాన్ని అందించి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరి చేయించి 102లో ఇంటి వద్దనే ఉంచడమే కాకుండా అయితే 12వేల రనూపాయలు, ఆడబిడ్డ అయితే 13వేల రూపాయలతో పాటు 2000 రూపాయల విలువగల కేసిఆర్ కిట్లు అందిస్తున్నారని, ఈ ప్రాంతంలో 102 మందికి కేసిఆర్ కిట్లు అందించడం జరిగిందన్నారు. సాయి సేవ ట్రస్ట్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.సాంబశివరావు, స్థానిక కార్పొరేటర్ సురంగి సునిల్‌కుమార్, కార్పొరేటర్లు రజిత, దివ్యరాణి, ప్రోగ్రాం అధికారులు డా.గీతాలక్ష్మి, డా.వాణిశ్రీ, డా.ఉమశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి బి.అశోక్‌రెడ్డి, సాయిసేవ ట్రస్ట్ నిర్వాహకులు రంగయ్య, శ్రీనివాస్, మల్లిక, డా.వంశీ, కే.ప్రసాద్, ఆప్తాలమిక్ అధికారి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే బీసీ భవన నిర్మాణానికి చీఫ్‌విప్‌హామి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
హనుమకొండ నగరంలో పూలే బీసీ భవన్ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హామి ఇచ్చారని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరిశేషు తెలియ జేశారు. వివిధ బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ సర్క్యూట్ గెస్ట్‌హౌజ్‌లో వినయ్‌భాస్కర్‌ని కలిసి పూలే బీసీ భవన నిర్మాణం చేపట్టాలని చేసిన విజ్ఞప్తికి సానుకూ లంగా స్పందించిన వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ హన్మకొండ నగరంలో పూలే బీసీ భవన్ నిర్మాణానికి స్థలము నిధులు మంజూరు చేస్తానని



తెలియజేశారు. అలాగే కేయూ జంక్షన్‌లో బిపి మండల విగ్రహ ఏర్పాటుకు కూడా సహకరిస్తా రని తెలియజేశారు. చీఫ్‌విప్‌హామీ పట్ల బీసీ సంఘాలు బీసీ కుల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్‌రావు, విశ్వబ్రాహ్మణ కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతనకంటి ఆనందం, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు సమ్మయ్య, ముదిరాజ్ సంఘం దారబోయిన సతీష్‌యాదవ్, సంఘం చిన్నాల యశ్వంత్‌యాదవ్, ఎంబికె జాక్ రాష్ట్ర కన్వీనర్ పాలడుగుల సురేందర్, పద్మశాలి సంఘం సదానందం, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినయ్‌చారి, డేనియల్, వంగపండ్ల నరేందర్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి తారాస్థాయికి చేరింది

**-వరంగల్ మహానగరంలో ప్రజాప్రతినిధులే భూబకాసురులుగా మారడం సిగ్గుచేటు**

**-అవినీతి, అక్రమాలే ప్రధాన ఎజెండాగా బీఆర్ఎస్ నాయకులు**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రజాప్రతినిధులే భూ బకాసురులుగా మారి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు అని రాష్ట్రంలో ఒక అవినీతి ప్రభుత్వం రాజ్యమేలుతుందని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ఆరోపించారు. ఆదివారం హనుమకొండ బస్టాండ్ వద్ద గల హనుమాన్ గుడి ముందు 7వ డివిజన్ అధ్యక్షులుగా కళ్యాణ్ ఆద్వర్యంలో అవినీతి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జి డా.వి.మురళీధర్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి, జిల్లా నాయకులు దేశిని సదానందంగౌడ్, కార్పొరేటర్ రావుల కోమల కిషన్, గంద్రాతి శ్రీనివాస్, తోపుచెర్ల అర్చన మధు, సుధన్, బైరి శ్రావణ్, జైపాల్ రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎండి అన్నమనేనిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంజనీర్స్ అసోసియేషన్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ స్టేట్ వపర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎండి అన్నమనేని గోపాల్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువా, పూలమొక్కతో సన్మానించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఇందులో సంస్థ పురుగతి, ఉద్యోగుల ప్రమోషన్లు, ఇంజనీర్ల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.రత్నాకర్‌రావు, ఎన్పిడిసిఎల్ కంపెని కార్యదర్శి బి.సామ్యనాయక్, టి.కిరణ్, జాయింట్ సెక్రటరి కే.రాజు, ఎగ్జిగ్యూటీవ్ సెక్రటరి డి.జానకి రామ్‌రెడ్డి, ట్రెజరర్ టి.సురేష్, అడీషనల్ జాయింట్ సెక్రటరి నవీన్, పాల్గొన్నారు.




## స్మార్ట్ సిటీ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తుందని, సబ్‌కా సాథ్,.. సబ్‌కా వికాస్ మంత్రంతో తెలంగాణను మరింత ముందుకు తీసుకువెళ్లే ందుకు బిజెపి కట్టుబడి ఉందని కేంద్ర ఈశాణ్య రాష్ట్ర అభివృద్ధి శాఖ, సహకార సంఘాల శాఖ సహాయ మంత్రి శ్రీబిఎల్‌వర్మ అన్నారు. ఈరోజు ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యఓఉరాలు రావు పద్మ ఆధ్వర్యంలో హనుమకొండ న్యూశాయంపేట నుండి పద్మాక్షి గుడి వరకు జరిగిన స్మార్ట్ సిటి నిదుల ద్వారా రోడ్డు అభివృద్ధి పనులను కాలినడకన కేంద్ర మంత్రి బిఎల్‌వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని స్మార్ట్‌సిటిగా కేంద్రం ప్రభుత్వం ఎంపిక చేసిన ఇప్పటివరకు ఈ పథకం ద్వారా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, దీనికి ఇక్కడి పాలకుల నిర్లక్ష్యమే కారణం అని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు ఇవ్వకుండా స్మార్ట్ సిటి కోసం కేంద్ర విడుదల చేసే నిధులను స్మార్ట్ సిటి అభివృద్ధికి వినియోగించకుండా పక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు. స్మార్ట్‌సిటి ద్వారా నగరంలో అభివృద్ధి పనులు ఎప్పుడో జరగాలని ఇప్పటి వరకు జరగలేదని కార్యకర్తలు ప్రజలు తనకు తెలుపగా ఈ రోజు ఇక్కడ పరిశీలించగా అభివృద్ధి పనులు అన్ని కూడా నత్త నడకన సాగుతున్నాయని ఈ అంశాలపై తప్పకుండా ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, జిల్లా ఇంచార్జి డా.వి. మురళీధర్‌గౌడ్, వరంగలన పార్లమెంటన ప్రభారీ జి.ఉమారాణి, రాష్ట్ర నాయకులు ఎనుగుల రాకేష్‌రెడ్డి, కార్పొరేటర్ రావుల కోమల, కిషన్, పార్లమెంటన కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, రాష్ట్ర నాయకులు సత్యనారాయణరావు జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్‌విప్ చేతుల మీదుగా వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



వార్త దినపత్రిక రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ప్రజలకి మరింత చేరువ అయ్యే విధంగా వార్త దినపత్రిక సహకరించాలని వార్తపత్రిక వార్త ప్రపంచంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వార్త బ్యూరో సోమిడి అంజన్‌రావు, వార్త దినపత్రిక విలేకరులు ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరుణాహరి శేషు, వివిధ బీసీ సంఘాల బీసీ కుల పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి సర్కారు పెద్దపీట

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన దాదాపు పదిలక్షల విలువైన 6 చెక్కులను సర్క్యూట్ గెస్ట్‌హౌజ్‌లో లబ్ధిదారులకు చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అందజేశారు. చెక్కులను అందించిన అనంతరం ఆయన వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు ఎలకంటి రాములు, మామిండ్ల రాజు, కూడా డైరెక్టర్ మాడిశెట్టి, శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సమద్ తదితరులు పాల్గొన్నారు.

# కనీవినీ ఎరుగని రీతిలో దేశాయిపేట అభివృద్ధి

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 12, 13వ డివిజన్లలోని దేశాయిపేటలో కనీవినీ ఎరుగని రీతిలో వాడవాడనా తిరిగి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్‌లు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ నియోజకవర్గాన్ని రూ.3800 కోట్లతో అభివృద్ధి చేసుకుంటున్నామని మునుపెన్నడూ చూడని వరంగల్ నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం సుమారు రూ. 11 కోట్లతో దేశాయిపేటను అభివృద్ధి చేసుకోవడానికి పనులను ప్రారంభించుకున్నామని వాడవాడనా సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించుకుంటున్నామని ప్రతి కుల సంఘాలకు తమ ఆత్మగౌరవం నిలిచే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఇంత పెద్ద ఎత్తున విచ్చేసి నాకు మద్దతుగా నిలబడి అభివృద్ధిలో భాగస్వాములైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. కరోనా సమయంలో ఏ ఒక్క నాయకుడు బయటికి రాలేదని తన స్వంత కర్చుతో 25వేల కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశామని ఇదే డివిజన్ కార్పోరేటర్ కావటి రాజుయాదవ్‌తోపాటు బీఆర్ఎస్ కార్పోరేటర్లు, నాయకులే కరోనా సమయంలో ప్రజల వెంట ఉన్నారని బీఆర్ఎస్ కార్పోరేటర్లు, నాయకులే కరోనా సమయంలో ప్రజల వెంట ఉన్నారని అదే కరోనా మహమ్మారి వల్ల రాజు యాదవ్ నేడు మన మధ్యలేకపోవడం భాదాకరమన్నారు. నేడు అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఈ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచే ప్రయత్నం చేస్తున్నామని ఇంత పెద్ద ఎత్తున తనకు ఘనస్వాగతం పలికిన ప్రజలందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు కావటి కవిత రాజుయాదవ్, సురేష్ జోషి, దిడ్డి కుమారస్వామి, బస్వరాజు కుమారస్వామి, బాలిన సురేష్ చింతాకుల అనిల్, రాష్ట్ర నాయకులు గోరంట్ల మనోహర్, మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి, మాజీ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు, కుల సంఘ పెద్దలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









# కిటకిటలాడిన కొత్తకొండ జాతర

## బ్రహ్మోత్సవాలు ముగిసినా భక్త జనం



**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 22:**
కొత్తకొండ వీరభద్రుని జాతర ముగిసినా భక్తులతో కిటకిట లాడడంతో చూపరులను ఆకర్శితులను భక్తి సంద్రంలో ముంచింది. ఆదివారం సంక్రాంతి పర్వదినం సంధర్భంగా జరిగే వీరభద్ర బ్రహ్మోత్సవాలు ముగిసినా ఉమ్మడి వరంగల్ జిల్లా కరీంనగర్ జిల్లాల నుండి భక్తులు తండోప తండాలుగు వచ్చి దర్శనం చేసకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా స్థానిక ఎస్సై ప్రవీణన కుమార్ ఆలయ అబివృద్ధి కమిటి సభ్యులు సకల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమార స్వామి, ప్రదాన అర్చకులు రాజయ్య, రాంబాబు, రమేశ్, వినయ్, శర్మ పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
వార్తా తెలుగు జాతీయ దినపత్రిక సంస్థ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తా తెలుగు జాతీయ దినపత్రిక గత 26 సంవత్సరాల నుంచి ప్రజలకు వాస్తవ కథనాలను వార్తల రూపంలో ప్రచురించి నిజానిజాలను నిర్భయంగా వ్రాసి ప్రజలకు చేరువైన పత్రికగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామి, గోవిందరాజుల స్వామి ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, వార్తా జర్నలిస్టులు బొమ్మగాని సతీష్ గౌడ్, కోమాకుల సత్యం, ఈద శ్రీనాథ్, శ్రీహరి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం కృషి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు



**పోచమ్మమైదాన్, జనవరి 22, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్‌లోని స్వయం కృషి మహిళా సొసైటీ ప్రెసిడెంట్ తీగల సుభ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని 12 మంది వృద్ధులకు ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ ఎం. రవీంద్ర (ఐ సర్జన్) డాక్టర్ వేణుగోపాల్ నేతృత్వంలో దాతలు అజరా హాస్పటల్స్ సీజీఎం రవిచంద్ర, సీఈఓ టి.వెంకటేష్, వి. గోపికృష్ణ, జిఆర్‌కే వాణి గుప్తా, ఎ. వేణుగోపాల్, సెల్వరాజ్, సైద, రాజమోహన్ వీరి సహాయ సహకారాలతో వృద్ధులకు ఆపరేషన్లు నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఫౌండర్ తీగల శుభ, సొసైటీ మెంబర్స్, ఎనుముల అనిత, తీగల రాధ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయండి

## రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 22:**
ఈ నెల 26న రాష్ర్టనంలో నిర్వహించే వాహన ర్యాలీలో సబ్బండ వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు పిలుపు నిచ్చారు. నగరంలోని తెలంగాణ రైతు సంఘం తుమ్మెర భవన్ కార్యాలయంలో రైతు సంఘం నాయకులు వీరగోని శంకరయ్య ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఈసంపెల్లి బాబు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో సారి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలే రైతులను మోసం చేసి అనదికార నల్ల చట్టాలను రూపోందించి రైతులను మోసం చేసిందని అన్నారు. డిసెంబర్ 2021 లో రైతులు సమిష్టిగా చేసిన దేశ వ్యాప్త ఢిల్లీలో చేసిన నిరసనలో బాగంగా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు. రైతులకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాద్యాక్షులు కొరబోయిన కుమార స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల మురళి, వీరగోని నాగభూషన్, శ్రీను పాల్గొన్నారు.



# అధికార పార్టీ ఆరోపణలు సరైనవి కాదు

## సర్వాపూర్ ఉప సర్పంచ్ దండు సురేష్

**నడికూడ, ప్రభాతవార్త:**
అధికార పార్టీ నాయకులు బీజేపిపై చేస్తున్న ఆరోపణలు సరైనవి కాదని నడికూడ మండలం సర్వాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దండు సురేష్ అన్నారు. గ్రామం నుండి బీజేపిలో చేరిన వారిలో ఎవరి ప్రోత్బలం లేదని బీజేపి ప్రభుత్వం చేపడుతున్నా పథకాలు నచి ్చ బీజేపిలో చేరుతున్నారని అన్నారు. గ్రామ వార్డు మెంబర్‌లు వారి ఇష్టపూర్తిగా బీజేపిలో చేరారని తెలిపారు. అధికార బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా గ్రామంలో నెరవేరడం లేదని బీజేపి నిదులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతు న్నాయన్నారు.



# అధికార ప్రలోబాలకే బిఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ నాయకులు




## మండల బిజెపి అధ్యక్షుడు పృధ్విరాజ్ గౌడ్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 22:**
భీమదేవరపల్లి మండంలోని కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీ బిఆర్ఎస్ నాయకులు చూపెట్టే ప్రలోబాలకే పార్టీ వీడి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని మండల బిజెపి అధ్యక్షుడు పృధ్విరాజ్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కాంగ్రెస్ నుండి ఎంపిటిసితో మరి కొందరు మండల స్థాయి నాయకులు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను వంచన చేసి అదికార ప్రార్టీ ఇచ్చే అదికారం ధనం ఆశలకు లోబడి పార్టీని వీడి ప్రజల నమ్మకాన్ని మోసం చేశారని అన్నారు. ప్రజాభీష్టం మేరకే నడుచుకునే నాయకులకు మాత్రమే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని లేకుంటే రాజకీయ సన్యాసం తప్పదని హెద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మోహన్, మండల బిజెపి మోర్చా అధ్యక్షురాలు అంబీర్ కవిత, బొల్లంపల్లి శ్యాం, లొల్లపల్లి రవిందర్, దింగల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# సాగుమిత్ర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు

**ఎల్కతుర్తి ప్రబాతవార్త జనవరి 22:**
మండలంలోని గోపాల్‌పూర్ గ్రామం సాగుమిత్ర ఎఫ్‌పివో ఆద్వర్యంలో సాగుమిత్ర అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు సాగుమిత్ర అధికారులు పాల్గొనా మాట్లాడుతూ మండలంలోని సాగుమిత్ర సభ్యులు అవగాహన చేసుకోవాలని ఫ్యాక్టరీ విదానాన్ని అర్థం చేసకోవాలని అన్నారు. వేప పిండి పశువుల దానా వేప నూనె లాంటి గురించి తెలుసుకోవాలని ఫ్లాంటును చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కెవికె సైంటిస్ట్ వేనుగోపాల్, శ్రీమతి ప్రశాతి, ఎఫ్‌పివో అధ్యక్షులు చిదురాల రాజమౌళి, గుజ్జ శ్యాం సుందర్ రావు, వంగ రఘు తదితరులు పాల్గొన్నారు.



# జేడ్పీటీసి ఆర్థిక సహాయం

జఫర్‌గడ్ జనవరి 22 ప్రభాతవార్త;
శిథిలావస్థలోని ఇంటి గోడ నిర్మాణం కొరకు జేడ్పీటీసీ బేబి శ్రీనివాస్ ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న కోటేశ్వర్ ఇంటి గోడను తొలగించి నిర్మాణం కొరకు జేడ్పీటీసీ రూ.6500 విలువ గల ఇటుకలను అందజేశారు. కార్యక్రమంలో జఫర్‌గడ్ ఎంపీటీసీలు జ్యోతి, రజిత, యాకయ్య, స్రవంతి, మొగిలి, గ్రామశాఖ అధ్యక్షులు రాజు, శ్రీధర్, లింగస్వామి, ఉపేందర్, చందర్, సోమన్న పాల్గొన్నారు.



# గ్రామగ్రామన క్రాంగెస్ జెండా ఎగురవేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 22, ప్రభాతవార్త:
గ్రామగ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న రాహుల్ గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో, గ్రామ గ్రామాన పార్టీల జెండాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూలుకంట్ల శిరీష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు కోరుకుప్పుల మహేందర్, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మహిళా మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, చేపూరి ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు, ఎస్సీ, బీసీ, మైనార్టీ యూత్, ఎన్ఎస్‌యూఐ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ హయంలోనే సంక్షేమపాలన

పాలకుర్తి, జనవరి 22, ప్రభాతవార్త;
స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలోనే సంక్షేమ పాలన జరిగిందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్. శ్రీహరి అన్నారు. మండలంలోని చెన్నూరు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలకు అందుతున్న పథకాలలో వైఎస్ఆర్ హయంలోనే అందించినవే అధికంగా ఉన్నాయని ఇటువంటి సంక్షేమ పథకాలు మరిన్ని రావాలంటే వైఎస్ షర్మిలతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలం దరు షర్మిలనే ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల యూత్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, కోడకండ్ల వెంకన్న, యాక య్య, సోమయ్య, కోమరయ్య ఉన్నారు.



# కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు బీఆర్ఎస్‌లో చేరిక



చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త
చెన్నారావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు పింగిలి అశోక్‌రెడ్డి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గులాభి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమయ్యే తాము పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, బీఆర్ఎస్ యువ నాయకుడు కంది కృష్ణచైతన్య, కుసుమ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ నుండి బహిష్కరించాం...**

పార్టీ నుండి బహిష్కరించామని గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కరాజు పేర్కొన్నారు. అశోక్‌రెడ్డి గత కొంత కాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఎవరైనా ఇలానే వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ ఫ్లెక్సీ చించివేత

చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త
నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై ముగ్దుంపురం జయముఖి ఇంజనీరింగ్ కాలేజీ సమీపాన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీను గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారని గ్రామ ఉప సర్పంచ్ ఇస్లావత్ రాజన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే ఇటీవల ముగ్దుంపురం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన రాజన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చించివేతకు గురి కావడం పార్టీ కార్యకర్తలకు మింగుడు పడడం లేదు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేని కొందరు వ్యక్తులు ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడుతారని అన్నారు. ఈ విషయమై ఎస్.ఐ.మహేందర్‌ను వివరణ కోరగా ఫ్లెక్సీ చించివేతపై ఫిర్యాదు వచ్చిన మాట వాస్తమేనని, పూర్తి స్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



నెక్కొండ, జనవరి 22, ప్రభాతవార్త
నాగారం గ్రామానికి చెందిన ఎంపిటిసి లక్ష్మీభాస్కర్ మామయ్య రాయపురపు పోశయ్య మృతిచెందగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుమారులు భాస్కర్, ఉప్పలయ్య, బిక్షంలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నాగారం గ్రామ నాయకులు లక్ష్మణ్ వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# అంబేద్కర్ ప్రతిష్ఠాపన పనులు ప్రారంభం



చిల్పూర్, జనవరి 22 ప్రభాతవార్త;
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో అంబేద్కర్ కమిటీ స్థల అవరణలో యూత్ కమిటీ సభ్యులు ఆదివారం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమానమే అంటూ కుల మత భేదాలు లేవని రాజ్యాంగ నిర్మాణ మహానీయుడని కొనియాడారు. కార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బూతుల వెనుక బీజేపీ కోవర్టులు

జనగామ, జనవరి 22, ప్రభాతవార్త:
జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి బీజేపీలో కోవర్టులు ఉన్నారని, అందుకే ముత్తిరెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ముక్క స్వామి సంచలన ఆరోపణలు చేశారు. ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీలో దళితులను అణిచివేసే కుట్ర జరుగుతోందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడి తీరు వల్ల పార్టీకి తీరని నష్టం వాటిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రకులాల వారంతా ఒక్కటై రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేస్తున్న అవినీతిని బయటపెట్టి ఆయనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన నాయకులే ఆయనకు కోవర్టులుగా మారడం బాధాకరమన్నారు. జిల్లాలో బీజేపీ బాగుపడాలంటే వెంటనే అధ్యక్షుడిని మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలి

నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త
ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసిన కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేసిన బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో ఏం అభివృద్ధి చెందిందో బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఎలబోయిన రఘుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌ను నిరంతరం అందిస్తున్నామని గొప్పలు చెప్పి కేవలం ఆరు గంటలు మాత్రమే అందిస్తున్న విషయం నిజం కాదా అని ఆయన పేర్కొన్నారు. తరుచు విద్యుత్ అంతరాయం కలగడం తద్వారా గృహ విద్యుత్ పరికరాలు, వ్యవసాయ భావుల వద్ద ఉన్న విద్యుత్ మోటర్లు దెబ్బతిని ప్రజలు ఆర్థిక పరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. అనంతరం బీసీ సెల్ మండల కార్యదర్శి హర్షం యాకయ్య మాట్లాడుతూ ఉద్యమకారులను అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు దళితబంధు విషయంలో ఎంత మందికి ఇప్పించారని దీంతో పాటు ఏక కాలంలోరైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఎంత వరకు చేశారని ఆయన సవాలు విసిరారు. ఇవేకాక మరెన్నో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వం,ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ విషయంపై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలని వారు హితువు పలికారు.

# తెలంగాణ సిద్ధాంతకర్తకు అవమానం

భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సృష్టికర్తను సీఎం కేసిఆర్ కుటుంబం అవమానపరచిందని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, మన నీళ్లు, మన నిధులు, మన ఉద్యోగాలు, మన కరెంటు మన బొగ్గు మనకే అంటూ తెలంగాణ యావత్తు ఆత్మగౌరవ పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ జాతిపితగా పేరుగాంచిన ఆయనను విస్మరించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జయశంకర్ సార్‌కు భూపాలపల్లి ఏరియాలో నిర్మించిన నూతన భవనంకు పేరు పెట్టక పోవటం అవమాన పరచటమే అని అన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ఆంధ్ర కబడ్డ హస్తాల్లో ఉన్న సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం నిరంతరం పరితపించిన జయశంకర్ సార్‌ను మరచి పోవటం పాలకులకు సరికాదని అన్నారు. కేవలం పాలకులు జయశంకర్ సార్ పేరును అధికారం కోసం మాత్రమే వాడుకున్నారే తప్ప వారికి సరైన గుర్తింపు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో కార్మిక ద్రోహులకు బుద్ధి చెప్పటంతో పాటు యువ కార్మిక లోకంతో మరో సామ్రాజ్యంను నిర్మించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు రేణికుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, బోయిన వెంకటస్వామి, ఆటుకుల రాజిరెడ్డి, బత్తుల స్వామి, సదానందం, ఎండి యూసుప్, దామోదర్‌రావు, ఒరం లక్ష్మణ్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోటారం వార్త

### కేతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత



భూపాలపల్లిరూరల్, జనవరి 22, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి నాన్న గణపతిరెడ్డి ఇటీవల ఓపెన్‌హార్ట్ సర్జరీ చేసుకోగా ఆదివారం ఎంఎల్‌సి కవిత స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. కవిత వెంట తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరామర్శించిన వారిలో ఉన్నారు.

# డ్రాగన్ సాగుపై ఆసక్తి చూపుతున్న యువరైతు

**-ఏపుగా ఎదిగిన చెట్లు**

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22

వ్యవసాయంపై ఆసక్తి ఉండటంతో అధిక దిగుబడులు వచ్చే క్రమంలో లాభసాటి వ్యవసాయంపై మక్కువ చూపుతూ ఏజెన్సీ ప్రాంతంలో పిజి వరకు చదివిన యువకుడు ఆంగోతు మోహన్ తన తండ్రి సహకారంతో డ్రాగన్ తోటను సాగుచేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం మాదారంకు చెందిన ఆంగోతు భీమా అనే రైతు తన కుమారుడు ఆంగోతు మోహన్ సహకారంతో తనకున్న రెండెకరాలలో డ్రాగన్ తోట సాగుచేసాడు. ఇటీవల కాలంలో మిర్చి , పత్తి ఇంతర పంటలు సాగుచేసినా పెట్టుబడులు రాక తీవ్ర నష్టాలకు గురి అవుతున్న క్రమంలో తన తండ్రికి సహాయపడే క్రమంలో మోహన ఎంఎస్సీ బిఇడి వరకు చదివి దీర్ఘకాలంలో అధిక మొత్తంలో లాభాలు వచ్చే దిశలో డ్రాగన్ సాగుపై ఆసక్తి కనబరిచారు. సుమారు ఎకరానికి రూ. 5లక్షలకు పైగా పెట్టుబడితో ఈ వ్యవసాయ సీజన్‌లో డ్రాగన్ తోట సాగుచేసాడు, అంతర పంటగా మిర్చి తోట కూడా వేసాడు. ప్రతి ఏదాది డ్రాగన్ ఫ్రూట్స్ కు మార్కెట్‌లో అధిక ధర పలుకుతుండటంతో ఈ వ్యవసాయ సీజన్‌లో నవంబర్, డిసెంబర్ మధ్యకాలంలో మొదటి కాపుగా వచ్చిన సుమారు 200 కేజీలకు పైగా డ్రాగన్ ఫ్రూట్స్ ను విక్రయించాడు. ప్రతి ఏదాది జూన్ నుండి డిసెంబర్‌మాసంలో దిగుబడి వస్తుందని రైతు ఆంగోతు భీమా తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులు డ్రాగన్ సాగుపట్ల ఆసక్తి కనబరుస్తూ రైతు వద్ద సమాచారాన్ని తీసుకుని సాగుచేసే దిశగా రైతులు ఆలోచన చేస్తున్నారు. ఈ పైరుకు కోతుల బెడద లేకపోవడంతోపాటు మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్స్ కు అధిక ధర పలకటం, డ్రాగన్ సాగుపై ఆసక్తి పెంచుకుంటున్నారు. ఈ సాగుకు సంబంధించి ఉద్యానవన శాఖ ప్రోత్సాహం కల్పిస్తే ఈ ప్రాంతంలో అనేక మంది రైతులు డ్రాగన్ పంటను సాగుచేయనున్నారు.





### రాములునాయక్ మరోసారి ఎమ్మెల్యే కావాలని పూజలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22

వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఎంఎల్ఎ కావాలని కోరుతూ ఆదివారం మండల బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో గల కాళీ మాత ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా గెలిచి చరిత్ర సృష్టించారని, రెండో సారి బిఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. బానోతు బాబు,చందావత్ రమేష్, గాంధీ, నవీన్, ఉమా కిరణ్, కళ్యాణ్, ఆనంద్, రాజవర్ధన్ ఉన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం ప్రారంభం

వైరా, జనవరి22,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం చేపట్టారు. 60 రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వైరా బస్టాండ్‌లో 300 మందికి అల్పాహారం అందించారు. మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం గత ఐదు నెలలుగా కొనసాగుతుందని తెలిపారు. వైరా క్లబ్ నుండి 60 రోజులు పార్టీ కార్యక్రమం ప్రతిరోజు కొనసాగుతుందని, ధాతల సహకారంతో ప్రతిరోజు వివిధ కూడలి నందు మినీ వ్యాన్ ద్వారా అల్పాహారం అందిస్తామని తెలిపారు. మొదటి రోజు అల్పాహార కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, పెనుగొండ ఉపేందర్‌రావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, నాళ్ళ నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, ఏపూరి రాజారావు, వై.బుచ్చిరామారావు, గుమ్మడిదల వెంకటనారాయణ, పులి కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జిని కలిసిన మహిళా ఉపాధ్యక్షురాలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మాణిక్యరావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ సునీతారావులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, సింగరేణి మండలానికి చెందిన పగడాల మంజుల కలిసారు. తెలంగాణలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారికి విన్నవించినట్లు పగడాల మంజుల తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని ఠాక్రే కోరినట్లు చెప్పారు. అదేవిధంగా ఫిబ్రవరి 6 నుండి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేయనున్న పాదయాత్రకు ప్రజలను సమీకరించాలని నేతలను కోరినట్లు ఆమె చెప్పారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంపూర్ణమైన మద్దతు ఉందని తెలిపారు.

# ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభం

వైరా, జనవరి22,ప్రభాతవార్త:

హైదరాబాద్ కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మెడికల్ టెస్ట్ చేసి వారికి కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ వెంకటేష్ చేత చికిత్స చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ సిబ్బంది, మార్కెటింగ్ మేనేజర్ నరేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరికంటి శివ, పట్టణ అధ్యక్షులు దార్న శేఖర్, రైతుబంధు సమన్వయ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి నాగి, రేమల్లె సురేష్, బుర్ర సర్వేశ్వరరావు, అర్జున్, దార్ల శేఖర్, ప్రజలు పాల్గొన్నారు.



# కవిత పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అరెస్ట్



**భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

ఎంఎల్‌సి కవిత, మంత్రి సత్య వతిరాథోడ్ పర్యటన సంద ర్భంగా జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలో ముందస్తుగా కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. అంతేకా కుండా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంకు వస్తున్న క్రమంలో ఐఎన్‌టియుసి కార్యా లయం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌లు అరెస్ట్ చేసిన వారిలో బట్టు కర్ణాకర్, మట్టెవాడ సురేష్, అనూప్, కార్తీక్‌రాజు, తిలక్, నవీన్, రిజ్వాన్, సాయిరాం, వేణు, రితీష్, అజయ్, సతీష్, అంజి, రజనీకాంత్, పార్ధీవ్ ఉన్నారు.

# బోరు పనులను ప్రారంభించిన సర్పంచ్



**నెక్కొండ, జనవరి 22, ప్రభాతవార్త**

మండలంలోని అజ్మీర మాంగ్యతండా గ్రామపంచాయతీ పరిధిలో సంతుసేవాలాల్ మహా రాజ్ ఆలయ నిర్మాణంలో భాగంగా (బోరు) ప్రారంభోత్సవానికి అజ్మీర మంగ్యతండా సర్పంచ్ సరోజ వెంకట్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోతు శివలాల్ నాయక్, మాలోతు శ్రీనివాస్ నాయక్‌కి స్వాగతం పలుకుతూ వారిచే బోరు వేయించుటకు పనులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మాలోతు వెంకన్న, బోరు దాతల బానోతు వెంకన్న నాయక్, బానోతు వీరన్ననాయక్, బానోతు రమేష్‌నాయక్, మాలోతు రామచంద్రనాయక్ బానోతు బాలాజీనాయక్ పాల్గొన్నారు.

# సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వంగూరి రాములు

**గార్ల, జనవరి22 ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా, గార్లమండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ వంగూరి రాములు సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిఐటియు మండల కమిటి ఆదివారం తెలిపింది. ఈనెల18 నుండి 22వరకు బెంగుళూరులో నిర్వహించిన సిఐటియు 17వ జాతీయ మహసభలలో ఏకగ్రీవంగా ఎన్నికకావడం పట్ల గ్రామ, మండలవాసులు, ప్రముఖులు, సిఐటియు, అనుబంధ సంఘాలు హర్షంవ్యక్తం చేశారు.

**గ్రామం నుండి జాతీయస్థాయికా సాగిన ఉద్యమ ప్రస్థానం:**

మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో మద్యతరగతి కుటుంబంలో జన్మించిన రాములు డివైఎఫ్ఐ ఇల్లందు డివిజన్ నాయకులుగా సాగిన ఉద్యమ ప్రస్థానం అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడిఖమ్మంజిల్లా సిఐటియు జిల్లానాయకులు గా, కార్మికవర్గాల సమస్యలపై నిరంతర ఉద్యమాలు చేపట్టి సమస్యలపై పోరాటాలు సాగించారు. ప్రస్తుతం ఆయన సిఐటియు రాష్ట్రకోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పినిరెడ్డిగూడెం మారుమూల ప్రాంతం నుండి అంచెలంచెలుగా



జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎదగడం పట్ల మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, గ్రామస్తులు, ప్రముఖులు, బాల్యనాటి మిత్రులు బాలరాజు, రజాలి, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంబయ్య, ప్రసాద్, వీరన్న, శ్రీనివాస్, బాలాజీ, వీరన్న, శ్రీనివాస్, మల్లేష్, సారంగపాణి, దుర్గాప్రసాద్, ఉపేందర్, తదితరులు అభినందనలు తెలిపారు.

## టిఎమ్మార్పిఎస్ మండల నూతన కమిటి ఎన్నిక





**గార్ల, జనవరి22 ప్రభాతవార్త:**

టి ఎమ్మార్పిఎస్ మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా ఎమ్మార్పిఎస్ ఇన్ చార్జి మేకలశ్యామ్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొ న్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులుగా దేశపాక మురళికృష్ణ, గౌరవ అధ్యక్షులుగా గిన్నారపు సీతారాములు, ఉపాధ్యక్షులుగా సిరిపంగి రంజిత్, దుడ్డెల పవన్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా పెద్దపంగి హనుమంతరావు, సహాయకార్యదర్శిగా చారు నాగరాజు, అనుముల రామరాజు, కోశాధికారిగా పెద్దపంగి రాంబాబు, ప్రచారకార్యదర్శిగా చారుసాగర్, అధికార ప్రతినిధిగా మరికంటి సర్వయ్య, వీరితో పాటు 13మందికార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగిందని పెర్కొన్నారు. అనంతరం మేకలశ్యామ్ ఆద్వర్యంలో నూతనకమిటి జీవంచిపల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన పిడమర్తి నరేష్ కుటుంబాన్ని సందర్శించి నరేష్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. సంఘంద్వారా కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి లబ్ధిచేకూరే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు.

## లక్ష్మీనర్సింహస్వామి ఆటో యూనియన్ ఎన్నిక



**రాయపర్తి, జనవరి 22, ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాయపల్లిలో శ్రీలక్ష్మినరసింహస్వామి ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా చెల్లోజు నాగయ్య, ఉపాధ్యక్షులుగా ముద్రబోయిన వెంకన్న, కార్యదర్శిగా పొడిశెట్టి సంతోష్, కమిటీ మెంబర్స్ సీల ఎల్లరెడ్డి, గజవెల్లి రవీందర్, వశపాక కుమార్, ఆడెపు నర్సింహరాములు, వశపాక బాబు, మేరుగు రంజిత్, నర్సయ్య, కొమురయ్య, కాసరబోయిన రాజు, గజవెల్లి శ్రీను, బానోతు రమేష్, వాకేటి రాజేష్, బండి రాజు, డొంక మధు, వశపాక హరీష్ తదితరులను ఎన్నుకున్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎంఎల్‌సి కవిత పర్యటనలో నిరసన జ్వాలలు

**భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

శిలాఫలకంపై పేరు లేదంటూ నిరసన జ్వాలలు, జడ్పీ చైర్మన్ కించపరచారంటూ ఆగ్రహం, పోటాపోటిగా నినాదాల జోరు, బయటపడ్డ ఎంఎల్‌సి చారి, ఎంఎల్‌ఎ గండ్ర వర్గపోరు. భూపాలపల్లి పర్యటనకు వచ్చిన ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అద్యక్షురాలు కల్వకుంట్ల కవితకు నిరసనలు ఎదురయ్యాయి. భూపాలపల్లి పట్టణంలో టీబీజీకేఎస్ బ్రాంచీ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఎంఎల్‌సి, మాజీ తెలంగాణ రాష్ట్ర తోలి సభాపతి సిరికొండ మదుసూదనాచారి పేరు లేకపోవటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ అనుచరులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఇందుకు ప్రతిగా భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి చెందిన వర్గీయులు నినాదాలు చేయటం ఘర్షణ వాతావరణంకు దారితీసింది. శిలాఫలకంపై ఎందుకు ఎంఎల్‌సి పేరు లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన అనుచరులు పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో పర్యటనకు అవరోదం ఏర్పడింది. అంతేకాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీచైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి వర్గీయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టీబీజీకేఎస్ ఆవరణ నిరసనలతో హోరెత్తింది.

**=ఎంఎల్‌సి కవితకు ఈపి ఆపరేటర్ల వినతి పత్రం**


భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి జరపాలని ఈపి ఆపరేటర్లు ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అద్యక్షురాలు కవితకు వినతి పత్రం అందజేశారు. కేటికే ఓసీపీ 3లో సింగరేణి సంస్థ ద్వారానే బొగ్గు ఉత్పత్తి చేయాలని, ప్రవేట్ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు ఈపి ఆపరేటర్ల తరపున కుసుమ సుధాకర్ తెలిపారు.

## ఈనెల 24న డయల్ యువర్ డీఎం

**భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

ప్రజలు, ప్రయాణికుల సమస్యలు, పిర్యాదులను పరిష్కరించటంలో భాగంగా ఈనెల 24న డయల్ యువర్ డీఎం కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని భూపాలపలిన డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రయాణికులు వారి సమస్యలను డిపో మేనేజర్ 9959226707 నెంబర్‌కు వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు.

## గీతాకార్మికుడికి ఎమ్మెల్యే పెద్ది ఆర్థికసహాయం



**నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త**


మండలంలోని గురిజాల గ్రామంలో గత నెల రోజుల క్రితం ప్రమాధవశాత్తు తాటిచెట్టుపై నుండి క్రిందపడిన చింత రాజుగౌడ్‌కి బీసీ సంక్షేమ శాఖ నుండి విడుదలైన చెక్కును ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షుడు, గురిజాల గ్రామ సర్పంచ్ గొడిశాల మమత సదానందం గౌడ్‌లు పాల్గొన్నారు.

# రక్షణ లేని ప్రాథమిక వైద్యాసుపత్రి

**- అర్ధరాత్రి కంప్యూటర్, టి.వి. బ్యాటరీలు చోరీ - కురవి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వైద్యాధికారులు**

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:*

ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం ‾ మండలంలోని మల్యాల గ్రామ శివారు లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల ఆరోగ్యం కోసం ప్రాథమిక వైద్యశాలను ఏర్పాటుచేశారు. అప్పటినుండి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్యాధికారులు, సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో ఉన్న కంప్యూటర్, టివి, రెండు బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఉదయం అందులో



పనిచేసే సిబ్బంది ఆరోగ్య కేంద్రం తాళం తీసి చూడగానే ఈ సంఘటన వెలుగులోకి రాగా వెంటనే సమాచారం వైద్యాధికారులకు అందించగా కురవి పోలీస్ స్టేషన్‌లో ఆరోగ్య కేంద్రంలో జరిగిన దొంగతనంపై వైద్యాధికారులు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఆసుపత్రి నిర్మాణం చేసినప్పటి నుండి ఇప్పటివరకు రాత్రివేళలో వాచ్‌మెన్‌తో పాటు ఆసుపత్రిని శుభ్రం చేసే సిబ్బందిని కూడా ప్రభుత్వం నియమించలేదు. ఈ క్రమంలోనే వైద్యాధికారులు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఆసుపత్రికి వచ్చే నిధుల నుండి వారికి జీతభత్యాల రూపంలో ఖర్చు చేసి వారిని వినియోగించుకుంటున్నారు. ముఖ్యంగా ఆసుపత్రి మల్యాల గ్రామానికి శివారు ప్రాంతం చెరువు ఒడ్డు భాగాన నిర్మించడంతో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాచ్‌మెన్‌తో పాటుతో ఆసుపత్రిలో సిబ్బందిని నియమించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వీరభద్రస్వామి లోకకళ్యాణం



*కురవి, జనవరి 22, ప్రభాతవార్త:*

కన్నుల పండుగగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి లోకకళ్యాణం శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా హైద్రాబాద్‌లోని కాచిగూడలో వేలాదిమంది భక్తుల శినామ స్మరణతో కురవి ఆలయ అర్చకులు, వేదపండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది. ఈ లోక కళ్యాణానికి కురవి ఆలయ మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్ విరాళం అందించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి 5వేల మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం నిర్వాహకులు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పోరేటర్ ఉమారాణి, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ రామునాయక్, కురవి జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి, ధర్మకర్త మేక నాగిరెడ్డి, రైతు కోఆర్డినేటర్ బెడద వీరన్న, ఆలయ అర్చకులు, వేద పండితులు రవికిరణ్, రెడ్యాల శ్రీనివాస్, పెనుగొండ అనిల్, నాయకులు బండారి రమేష్, ధైద భద్రయ్య, బెడద కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల వేతనం చట్టం అమలు చేయాలి




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 22, ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్న వేలకోట్ల మంది వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గుమ్ముదూరు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం లేదని పెరిగిన ధరల భారంతో వ్యవసాయ కార్మికులు కుటుంబాన్ని పోషించుకోలేక పట్టణాలకు వలసపోతున్నారని, ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, అందుకు వ్యవసాయ కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ు ఉమ్మగాని సత్యం, బండపల్లి వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల కొమురయ్య, పైండ్ల యాకయ్య, పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి

*మహబూబాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:*



ఇటీవల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందుకు ప్రజలు తమ సమస్యలను కురవి రోడ్ ప్రాంతంలో ఉన్న నూతన కలెక్టర్ కార్యాలయానికి వచ్చి విన్నవించుకోవాలని కోరారు.

## జాతీయ క్రీడాపోటీలకు నిలయం మరిపెడ మున్సిపాలిటీ

**- క్రీడల ముగింపు సభకు హాజరైన ఎస్పీ శరత్‌చంద్ర పవార్**



*మరిపెడ, జనవరి 22, ప్రభాతవార్త:*

జాతీయ క్రీడలకు మున్సిపాలిటీ నిలయంగా మారిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆడిటోరియంలో గత 4 రోజులుగా జరుగుతున్న షటిల్, బాడ్మింటర్ పోటీల ముగింపు సభకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై టోర్నీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాల క్రీడాకారులు హోరాహోరీగా పోటీపడుచూ రసవత్తరంగా క్రీడలు జరగడం సంతోషకరమన్నారు. దేశంలో పేరుగాంచిన పుల్లెల గోపిచంద్ అకాడమీ క్రీడాకారులు ఇక్కడ పాల్గొనడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, ప్రాథమిక వైద్యాధికారి రవి, టోర్నీ ఆర్గనైజర్స్ అజయ్, ఖాదర్, ముఖేష్, రెడ్డి, శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, అచ్యుతరావు, మహేందర్ రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## దొంగల బీభత్సం- సెల్‌షాపులో చోరీ

*మరిపెడ, జనవరి 22, ప్రభాతవార్త:*



వ ఋ న్సి పా లి టీ కేంద్రంలో శనివారం రాత్రి ఆర్టీసీ కాంప్లెక్స్ రామాలయం వీధిలోని విఆర్ సెల్‌వరల్స్ షాపులో దొంగలు భీభత్సం సృష్టించారు. షాపు పైరేకును కట్‌చేసి లోపలికి దిగి సిసి కెమెరాను ధ్వంసం చేసినట్లు తెలిసింది. హార్డుడిస్క్ ఎత్తుకెళ్లినట్లు షాపు యజమాని తెలిపారు. షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై పవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## సిఎం సహాయ నిధి ద్వారా నిరుపేదలకు సాయం

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**



*మహబూబాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:*

ఎంతోమంది నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులతో ఉంటూ కనీసం అనారోగ్యానికి గురైతే వైద్యం చేయించుకోవటానికి కూడా ఆర్థికంగా లేకపోవడంతో అలాంటివారిని గుర్తించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులు చెక్కులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ప్రభుత్వం పేదప్రజల ప్రభుత్వమని దేశంలో ఎక్కడ లేనివిధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలకు రూపకల్పన చేసి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, గద్దె రవి, మార్నేని వెంకన్న, తేళ్ల శ్రీను, భిక్కునాయక్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియాన్ని నిర్మిస్తాం



*మహబూబాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:*

ఈ ప్రాంతం క్రీడాకారులకు పుట్టినిల్లు లాంటిదని మానుకోట గడ్డ ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిందని అలాంటి క్రీడాకారుల కోసం జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంతో పాటు ఇండోర్ స్టేడియాన్ని కూడా నిర్మిస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపిల్ 3 క్రికెట్ పోటీలలో భాగంగా గెలుపొందిన జట్టుకు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, వైద్యులు చాపల రంజిత్ రెడ్డి, జర్పుల స్వామి, వార్డు కౌన్సిలర్ బాలునాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు అశోక్ రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, కాశీనాథ్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సందీప్ నాయక్, శ్రీపాల్, మహేష్, సాయి, గౌస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 22, ప్రభాతవార్త:*

దేశానికి తన మేధాశక్తితో రాజ్యాంగాన్ని రూపొందించిన మేధావి డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏర్పాటుచేయాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజ్యాంగాన్ని రచించి అనేక హక్కులను పొందుపరిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో పరిపాలనలో అందరికీ సమాన హక్కు, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, దుడ్డెల రామ్మూర్తి, పైండ్ల యాకయ్య, కొప్పుల రమేష్, పోలెపాక వెంకన్న, రషీద్, బుద్యానాయక్, గాడిపల్లి శ్రీను, సంగపొంగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతులే

## పూర్వ విద్యార్థులచే గురుపూజోత్సవం

నెల్లికుదురు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధుర స్మృతులేనని, ఎప్పటికి మరువలేనివి 40 సంవత్సరాల సుధీర్ఘ విరామం తరువాత 1978..1983వ విద్యా సంవత్సరాల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుకున్న అనాటి విద్యార్థులు ఈనాటి ప్రముఖులు అన్నారు. ఆదివారం నెల్లికుదురులో గత 40 సంవత్సరాల క్రితం చదువుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులచే గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసుకుని,ఎక్కడెక్కడో స్థిరపడిన నాటి బాల్య మిత్రుల అపూర్వ కలయికతో వేదికపై వారివారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించుకుని గురుపూజోత్సవంను నిర్వహిం చుకున్నారు.40 సంవత్స రాల క్రితంపు పూర్వ విద్యార్థులు ఒకే చోటు కలుసుకోవడంతో వారివారి కుటుంబ సభ్యులతో హాజరై ఒకరి నొకరు ఆప్యాయంగా పలుకరిం చుకుని సరదాగా గడిపారు. కార్యక్రమం అనంతరం సరదాగా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించి, గ్రూప్ ఫోటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలను పథిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు వెంకట్‌రెడ్డి,



మల్లయ్య, సుధాకర్‌తోపాటు పూర్వ విద్యార్థులు యాకయ్య, విజయ పాల్‌రెడ్డి, జెన్నయ్య, బందారపు యాదగిరి, నాగయ్యశాస్త్రి, రామచంద్రు, బుచ్చిరెడ్డి, జెహ్రా పాషా, పులి వెంకన్న, గొట్టిముక్కుల వెంకట్‌రెడ్డి, బేతు విజయ్‌కుమార్, చిర్ర సత్యనారాయణ, ఉమా దేవి, లలిత, రామతార,కౌసియ, మామి డాల సత్యనారాయణ, వెంకన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వస్రాంతండాలో బిఆర్ఎస్‌లో చేరికలు

నెల్లికుదురు, జనవరి 22, ప్రభాతవార్త



మండలంలోని వస్రాం తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం తన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వస్రాం తండా సర్పంచ్ జయమాన్‌సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తండాలో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేస్తున్న అభివృద్దికి ఆకర్శితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా,తాము పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు,లాలు తండా నాయకులు జగన్, వాలు, శ్రీరాములు, లాలు, నవీన్, రవి, శ్రీను,సురేందర్, శ్రీనివాస్, బాలు, బద్రుతోపాటు పలువురు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కట్టంగూర్, జనవరి 22 ప్రభాతవార్త



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కట్టంగూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత యందు విద్యనభ్యసించిన 1997-98 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంతా సమావేశమయ్యారు. 25 ఏండ్ల క్రిందటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆనాటి ప్రధానోపాధ్యాయులు దోకూరి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ముకుందం,యర్కల సత్తయ్య,యాదిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రమాదేవి, అచ్చుత్‌రెడ్డి, పి.కృష్ణమూర్తి, బక్కయ్య, శోభా రాణి, పద్మజ పాల్గొన్నారు. పూర్వవిద్యార్థులు ఎక్సైజ్‌శాఖ సబ్‌ఇన్‌స్పెక్టర్ గుండు నాగరాజు, పోగుల నరి ్సంహగౌడ్, గోశిక అంజన్‌కుమార్, ఏకుల సైదులు, చౌగోని సైదులుగౌడ్,ఐతగోని మల్లిఖార్జున్‌గౌడ్, పామన్‌గుండ్ల బాలరాజు, రఘుపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి జనగణన చేపట్టాలి

హుజూర్‌నగర్ జనవరి 22 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి జనగణన చేపట్టాలని బిసి సంక్షేమసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిసి ముఖ్య నాయకుల సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బిసిలకు జనాబా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్ కలి ్పంచాలని అనా ్నరు. స్థానిక ఎ ని ్నకలలో 33 శాతం రిజర్వేషన్ 18 శాతానికి తగ్గ ించి బిసిలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బిసిల పట్ల చూపుతున్న వివక్షతను బిసిలు గుర్తించి తమ హక్కులసాధన కోసం ఐక ్యం కావాలన్నారు.తదనంతరం హుజూర్‌నగర్ పట్టణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చక్రహరి రామరాజును శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ డిపివో యువి.రామ్మోహన్‌రాజు, హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, మండల అధ ్యక్షుడు గడ్డం అంజియాదవ్, పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, పట్టణ మ హిళ అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కర్ల కృష్ణ తదితరులు పాల్గొనా ్నరు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:



పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామంలో స్కూల్ గ్రౌండ్ వద్ద భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ మట్ట బాలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వతం పరమేష్, ఎంపిటిసి చిలుక బుచ్చయ్య, వార్డు మెంబర్లు, కందాల గణేష్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సంఘం గణేష్, రైతు సమన్వయ కోఆర్డినేటర్ జడల అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మనుపాటి సంపత్, బిఆర్ఎస్ కార్యదర్శి కందాల నరసింహ, పెద్దమోని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### -రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మనోహర్

### -అక్రమ ఇసుక డంప్‌లు సీజ్

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండలంలోని వెములకొండ గ్రామంలో మూసినది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించి డంప్ చేయగా విశ్వాస సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోహర్ డంప్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ .. ప్రభుత్వ నిబంధనలను అతి క్రమించి ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేయడం, డంప్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మట్టంపల్లి జనవరి 22 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చ కులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆది వారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభా చార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజన ేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులాల్లో అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న టీచర్లకు, లెక్చర్లకు వెయిటేజ్ ఇవ్వాలి

వేములపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:

గురుకులాలలో పనిచేసే అవుట్‌సోరి ్సంగ్ లెక్చరర్‌లకు, టీచర్లకు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న రాబోయే గురుకుల టిజిటి, పిజిటి, జేఎల్, ప్రిని ్సపాల్‌ల నోటిఫికేషన్లలో వెయిటేజ్‌ను కల్పించాలని మైనార్టీ గురుకులాలలో అధ్యాపకులుగా పనిచేస్తున ్న ఎండి నజీరోద్దీన్ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్, యాదగిరి, శ్రీనివాస్, దశరథ, విజయ్‌లు పాల్గొని వినతిపత్రం అందజేశారు.

# విద్యార్థులు ప్రయోజకులైతేనే గురువులకు ఆనందం

కేసముద్రం, జనవరి 22, ప్రభాతవార్త

తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ఎంత ప్రయోజకులైతే తమకు అంత ఆనందమని, ఎంత ఎత్తుకు ఎదిగినా వారిని తమ ప్రియ శిష్యులుగానే భావిస్తామని టీఎస్‌పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంక భద్రినారాయణ అన్నారు. కేసముద్రం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పాఠశాలకు చెందిన 1988-89 బ్యాచ్ ఎస్ఎస్‌సి విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో తమ గురువులను ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాలలో స్థిర పడి తమ చిన్ననాటి విద్యాలయం వేదికగా కలుసుకున్న మిత్రులందరూ ఆనందంగా గడిపారు. ఇందులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నిజాంపేట కార్పోరేటర్‌గా భాధ్యతలు నిర్వర్తిస్తున్న పూర్వ విద్యార్థి బాలునాయక్ తన మిత్రులను కలుసుకోవడం పట్ల అమితానందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు వేణుగోపాల్‌రావు, వెంకటయ్య, వెంకటాద్రి, హిందుమూర్తి, మల్లయ్య, స్థానిక హెచ్ఎం నరేందర్, పూర్వవిద్యార్థులు సరిత, శోభ, నిర్మల, మంజుల, పుష్పలత, వెంకన్న, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరం

మంగపేట జనవరి22, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కొత్త పేట, భోరునర్సాపురం గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంగా మారిందని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మెన్ కుసుమ జగదీష్ చొరవతో మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లను మంగపేట పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆదివారం రోజున కొత్తపేట గ్రామానికి చెందిన ముత్తినేని సమతకు రూపాయలు 27వేలు, ఐలబోయిన కమలకు రూపాయలు 30వేలు, భోరునర్సాపురం గ్రామానికి చెందిన గాంధర్ల రాధికకు రూపాయలు 20,500మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి తెలంగాణా రాష్ట్రంలో పేద ప్రజలకు వరమని ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొంది ఆర్థికంగా అప్పుల పాలైన వారికి ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఈపథకం పేదల అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యి డైరెక్టర్ కర్రి శ్యాంబాబు, పీఏసీఎస్ డైరెక్టర్లు అచ్చా సత్యనారాయణ, నర్రా శ్రీధర్, కొత్తపేట గ్రామ అధ్యక్షులు చిట్టిమల్ల బాలక్రిష్ణ, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మూగల రమేష్, రాంగాని నరేందర్, బట్ట నర్సింహారావు, దిడ్డి శ్రీనివాస్, సత్యనారాయణ, మండల యూత్ ఉపాధ్యక్షులు సంకోజు ప్రశాంత్, ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు జాతీయ కార్యదర్శిగా గార్లవాసి పాలడుగు భాస్కర్ ఎన్నిక

గార్ల, జనవరి22 ప్రభాతవార్త:

ఈనెల18 నుండి 22వరకు బెంగుళూరులో జరిగిన సిఐటియు 17వ జాతీయ మహాసభలలో దేశంలోని 29రాష్ట్రాల నుండి 1500మంది ప్రతినిధులు పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రం నుండి 62మంది ప్రతినిధులు పాల్గొనగా మహబూబాబాద్‌జిల్లా గార్ల ఇందిరానగర్ చెందిన ముద్దుబిడ్డ పాలడుగు భాస్కర్ సిఐటియు జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గతనెల డిసెంబర్ 21, 22, 23తేదీలలో సిద్దిపేటలో చుక్కారామయ్య అధ్యక్షతన జరిగిన సిఐటియు తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పాలడుగు భాస్కర్ తిరిగి నెలరోజుల లోనే జాతీయస్థాయికి ఎదగడం పట్ల మండవాసులు, ప్రముఖులు, పార్టీవర్గాలు హర్షవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



**గార్లనుండి ఢిల్లీకి సాగిన భాస్కర్ ఉద్యమప్రస్థానం:**

కార్మిక కుటుంబంలో పుట్టి పేదరికాన్ని అనుభవిస్తు విద్యా భ్యాసం కొనసాగిస్తు విద్యార్థుల సమస్యలపై స్పందించి ఆరోజులలోనే ప్రశ్నించే గొంతుకగా ఎదిగారు. 25సంవత్సరాలకు పైగా అట్టడుగు వర్గాలకు చెందిన మున్సిపల్, గ్రామపంచాయితీ గ్రామసేవకులు వర్క్‌చార్జ్‌డ్, హమాలీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు సల్పి, చర్లపల్లి, బాలానగర్ పారిశ్రామిక కార్మికుల సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేయడమే కాక అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి వేతనాలు పెంపు, అగ్రిమెంట్‌లు సాధించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల జెఏసి వైస్ ప్రసిడెంట్‌గా పిఆర్‌సి సాధన పోరాటంలో భాగ స్వామ్యం, మునిసిపల్, గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసికి నాయకత్వం వహించి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారు. 2022 లో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్‌లో మధ్యదంతరంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక, తిరిగి రెండవసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడమే కాక నెలరోజులలోనే జాతీయ స్థాయి ఉద్యమాలకు ఎంపిక చేయడం ఆయన చేస్తున్న నిరంతర కృషి ఫలితమేనని సంఘం నాయకులు పెర్కొన్నారు. సిఐటియు జాతీయ కార్యదర్శి ఎంపికకు సహకరించిన జాతీయ, రాష్ట్ర కమిటి ప్రతిఒక్కరికి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయకార్యదర్శి ఎంపికతో మరింత బాధ్యత పెరిగిందని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా జాతీయస్థాయిలో మరింత కృషి చేస్తానని పెర్కొన్నారు. ఎన్నికపట్ల సిఐటియు మండల కన్వినర్, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకురాలు కందునూరి కవిత, ఈశ్వరలింగం, గిరిప్రసాద్, భూక్య హరి, జిపి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్లఅప్పిరెడ్డి, సిఐటియు మండల కమిటి, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, చిన్ననాటి స్నేహితులు బాలరాజు, రజాలి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, వీరన్న, ప్రసాద్, వీరన్న, నాగేష్, అంబయ్య, శ్రీనివాస్, మౌలానా, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రపంచంలో కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభం, కార్మిక హక్కులపై దాడి, పెరుగుతున్న ప్రతిఘటనోద్యమాలు, కార్మికవర్గ ఐక్యత, కేంద్రబిజెపి కార్మిక రైతు,కూలీ ప్రజావ్యతిరేక విధానాలు, కర్పోరేట్, మతోన్మాదుల దోపిడి, అధికధరలు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, లేబర్‌కోడ్స్‌ల రద్దు తదితర అంశాలపై ఈమహాసభలో చర్చించి కార్యాచరణను రూపొందించింది. అందులో భాగంగా ఏప్రిల్5న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలువునిచ్చిందని తెలిపారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మృతుడి కుటుంబానికి కెయు ప్రొఫెసర్ పరామర్శ



గంగారం, జనవరి 22, ప్రభాతవార్త

గంగారం మండలంలోని బావురుగొండ గ్రామానికి చెందిన దారం వజ్జయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కెయు ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ ఆదివారం పరామర్శించారు. గ్రామంలోని వజ్జయ్య ఇంటికి వెళ్లిన నారాయణ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఆయన చిత్రపటం వద్ద శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, ముడిగ లక్ష్మీనారాయణ, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకుడు ముడిగ రాంచందర్, వట్టం సుధాకర్ పాల్గొన్నారు.

## పారిశుధ్యకార్మికుల వేతనాలు చెల్లించాలి

కేసముద్రం, జనవరి 22, ప్రభాతవార్త

గ్రామపంచాయతీలలో చాలీచాలని జీతాలతో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ సంస్థ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. గ్రామాలలో పంచాయతి కార్మికుల సేవలు వెలకట్టలేనివని, అభివృద్ధిలో తమ వంతు సాయమందిస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కడుపులు మాడ్చడం సరైందికాదని అన్నారు. మూడు మాసాలుగా వేతనాలు చెల్లించకుండా వారితో పనులు చేయించుకుంటున్నారని, చిన్నపాటి వేతనాలతో కుటుంబ పోషణ భారమై బాధపడుతున్న కార్మికులకు ఇచ్చే వేతనాలు కూడా ఏనెల వేతనాలు ఆ నెల ఇవ్వకుండా పెండింగ్ పెడుతుంటే ఏమి తిని విధులు నిర్వహిస్తారని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేస్తూ సంక్షేమ నిధిని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధిగా పరిగణిస్తూ మాట్లాడుతున్న సిఎం కెసిఆర్ జీతాలు రాకుండా ఇబ్బందులు పడుతున్న పారిశుధ్య కార్మికుల గురించి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## నేడు ఈటెల రాజేందర్ పరకాలకు రాక



పరకాల, జనవరి 22, ప్రభాతవార్త

హుజురాబాద్ ఎమ్మెల్యే బిజెపి చేరికల కమిటి చైర్మన్ ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తదితర నాయకులు హాజరుకానున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. పరకాల శివారులోని లలితా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు భారీ సంఖ్యలో బిజెపి పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఇందుకోసం పరకాల పట్టణంలో భారీ ఏర్పాట్లు బిజెపి శ్రేణులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే పట్టణంలో భారీ ఎత్తున నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అలాగే పరకాల, నడికూడ మండలాల్లో పర్యటించి బిజెపి జజెండాను ఆవిష్కరించామన్నారు. పరకాల పట్టణంలో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి తెలిపారు.

# కోటగుళ్లలో కవిత పూజలు

గణపురం, జనవరి 22, ప్రభాతవార్త

ఎంఎల్సి కవిత జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కోటగుళ్లను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాచీన కట్టడాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మంత్రి సత్యవతిరాథోడ్, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో 150 కోట్ల నిధులతో అభివృద్ధి



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, జనవరి 22, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో గత ముప్పై సంవత్సరాల నుండి లేని అభివృద్ధి కేసిఆర్ పాలనలో చేసి చూపిస్తున్నామని నియోజకవర్గంగా 150 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మొదటగా మండల కేంద్రంలో జాతీయ ఉత్తమ రైతు వేముల వెంకటేశ్వర్‌రావుకు చెందిన విజయలక్ష్మి రైస్‌మిల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్యం మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా వంద శాతం అంతర్గత రోడ్ల నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని మే వరకు ఈ పనులను వంద శాతం పూర్తి చేస్తామని అన్నారు. ఖానాపురంలో హైవే నుండి పోలీస్‌స్టేషన్ వరకు 81లక్షల 55వేలతో మనుబోతుల గడ్డ బీటీ రోడ్డుకు 26లక్షల70వేలు, ఖానాపురం నుండి ఆయకట్టు రోడ్డు వరకు 16లక్షల80వేలు, ఎస్సీ కాలనీ బీటీ రోడ్డుకు పదిలక్షల 23వేలు రూపాయలతో నిర్మాణ పనులు చేపడుతున్నామని ఇదే కాకుండా మండల వ్యాప్తంగా టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ప్రతి గ్రామంలో, ప్రతి తండాలో వంద శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మివెంకటరామ్‌నర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఆర్ఎస్ఎస్ తుంగబందం కన్వీనర్ వేజెల్ల కిషన్‌రావు, తోటు రాగంపేట సర్పంచ్ ఐలయ్య, ఎంపిటిసిలతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో భక్తుల కోలాహలం





ఐనవోలు,జనవరి22,ప్రభాతవార్త

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జరిగిన మకర సంక్రాంతి పండుగ జాతర ఉత్సవాలు ముగియగా వారాంతపు జాతరలో భాగంగా మొదటి ఆదివారం భక్తులు వివిధ జిల్లాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు. శనివారం సాయంత్రం నుండి భక్తులు ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో విడిది చేయడంతో జాతర ఆవరణమంతా భక్తులతో పోటెత్తింది. ఉదయం వేకువజామునే అర్చకులు స్వామివారికి మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అభిషేకాలు స్వామివారి కళ్యాణం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆయా జిల్లాల నుండి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్ధలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామి అమ్మవార్లకు ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామగ్రిని ముట్టజెప్పారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులనుస్తుతించారు. రథసేవలో ఉత్సవ విగ్రహాలను పెట్టి ఆలయం చుట్టూ లాగుతూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు.

# గొంతెమ్మగుట్ట వద్ద కళ్యాణం

కాటారం, జనవరి 22, ప్రభాతవార్త

కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మగుట్ట వద్ద లక్ష్మీదేవర శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మి శ్రీ కృష్ణుని పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్‌కుమార్, నాయకులు గడ్డం చంద్రయ్య, గడవేని దేవేందర్, జక్కుల రాజయ్య, అజయ్, అయిలయ్య, లింగయ్య, రాజేందర్, రాజబాబు, అర్జయ్య, సమ్మయ్య, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గొంతెమ్మ గుట్ట జాతరను కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గొంతెమ్మ గుట్టను ఎకో టూరిజంగా మార్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

### జాతరకు హాజరైన పుట్టమధు

కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట జాతరకు జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కురాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఖబడ్దార్.. ముత్తిరెడ్డి

భాష మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారు

నిధులు తెచ్చే దమ్ము లేక మాపై విమర్శలా!

రాష్ట్ర నిధులు సిరిసిల్ల,గజ్వేల్,సిద్దిపేటకు తరలుతుంటే ఏం చేస్తున్నవ్?

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి

జనగామ ప్రతినిధి, ప్రభాతవార్త, జనవరి 22:

'ఎమ్మెల్యే హోదాలో ఉండి ఏం మాట్లాడుతున్నవ్.. నీ ఇంట్లో ఆడపడుచులు లేరా.. నోటి భాష మార్చుకోకుంటే ప్రజలు నిన్ను తరిమితరిమి కొడతారు.. ఖబడ్దార్ ముత్తిరెడ్డి' అంటూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బీజేపీ, కాంగ్రెస్ నాయకులపై బూతులు మాట్లాడడంపై దశమంతరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడారు. అభివృద్ధి పనుల గురించి గానుగుపహాడ్‌లో ప్రజలు అడిగితే దానికి సమాధానం చెప్పలేక పత్రికపక్షాలపై ఎమ్మెల్యే నోరు పారేసుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రం నిధులు ఇవ్వట్లేదని చెప్తున్న ముత్తిరెడ్డి... రాష్ట్ర నిధులు మొత్తం సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటకు పోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చేతనైతే జనగామ నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలని హితవు పలికారు. అభివృద్ధిపై నిలదీస్తే ఎమ్మెల్యే సహనం కోల్పోయి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగకుండా ఆపే శక్తి నీకు ఉందా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, పల్లెల్లో తిరిగే హక్కు తమకే ఉందన్నారు. ముత్తిరెడ్డి ఇప్పటికైనా తన భాష, మాట్లాడే తీరు మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉడుగుల రమేశ్, పెద్దోజు జగదీశ్, కాసుల శ్రీనివాస్, లేగ రామ్మోహన్‌రెడ్డి, పులిగిల్ల చంద్రం, సంపత్, రమేశ్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి..

బీజేపీ నాయకులపై బూతులు మాట్లాడిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పుంధ్రు నవీన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా.. కోట్లాది నిధులు కాజేస్తున్న ముత్తిరెడ్డి తమపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. చేతనైతే జనగామను అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు.



# నేడు మండలంలో ఈటల పర్యటన

పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం,జెండా ఆవిష్కరణలు

నడికూడ,ప్రభాతవార్త:

నేడు నడికూడ మండలంలో హుజురాబాద్ ఎమ్మెల్యే,బీజేపి రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ పర్యటించనున్నారు.పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం మరియు పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయనున్నారు.అలాగే ఈటెల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పార్టీల నుండి పలువురు బీజేపిలో చేరనున్నట్లు మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి తెలిపారు.

# మండల కాంగ్రెస్ పార్టీ పదవి ఎన్నిక ఎప్పుడో

కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఆందోళన

భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 22:

భీమదేవరపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు ఇటీవల పార్టీని వీడడంతో మండల ద్వితీయ శ్రేణి నాయకుల్లో కార్యకర్తల్లో ఆందోళన చోటు చేసుకుంది. ఉన్న పలంగా పార్టీని వీడడంతో వైరాగ్యానికి గురైయ్యారని మండల పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో కాంగ్రెస్ జిల్లా రాష్ట్ర అధిస్థానం పార్టీ పదవులకు సరైన నాయకులను నియమించాలని లేకుంటే మండల పార్టీలో ప్రజల్లో నైరాశ్యం చోటు చేసుకుంటుందని హెచ్చరిస్తున్నారు. గతంలో జరిగిన తప్పిదాలన వలన పార్టీని వీడడం తిరిగి రావడం మళ్లీ వదిలి వెళ్లడం పాత కొత్త నాయకులు మధ్య సయోధ్య లుపోవడంతో అంతా గంధరగోళంగా మారిందని కాంగ్రెస్ అదిస్థానం మండలంలో పార్టీ పదవులను భర్తీ కార్యకర్తల్లో మనో ధైర్యాన్ని నింపాలని సూచిస్తున్నారు. ఇప్పటి వరకు పార్టీని పట్టుకుని ఉండే నాయకులకు మండల బాధ్యత దక్కుతుందా లేక సామాజిక ప్రాతిప్రదికన పదవిలో నియమిస్తారా అన్నది మండల పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశందా మారింది.

# నడికూడలో పోల్స్ షిఫ్టింగ్

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ కోసం పోల్స్ షిఫ్టింగ్ చేయడం జరుగుతుందని సర్పంచ్ ఊర రవిందర్‌రావు తెలిపారు. కరెంట్ పోల్స్ వల్ల రోడ్డు విస్తరణ పనులు ఆగడం జరిగిందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో పోల్స్ షిఫ్ట్ చేస్తున్నామన్నారు. త్వరలోనే విస్తరణ పనులు మొదలు పెట్టి పూర్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు.